THE ANDHRA PATRIKA - MADRAS

6 పేజీలు వెల 1 అణా.

నవభారత నిర్మాణానికి జరుగుతున్న కృషి: అడ్లాయ్ స్టీవెన్సన్ అభినందన
—5 వ పేజీ

ఆంధ్రపత్రిక

త్రివేండ్రంలో ప్రభుత్వ నిషేధాజ్ఞల ధిక్కరణ. ప్రజాసోషలిస్టు పెద్దల అరెస్టు
—6 వ పేజీ

Regd. No. M 1118 సంపుటం 40 సంచిక 49 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO బుధవారము 20-5-1953

విభజనసంఘ నిర్ణయాలను తిరుగతోడడానికి పూర్తి అధికారం

కాంగ్రెస్‌కార్యదర్శి మెహతా ఆంధ్రదేశ పర్యటన

— జూన్ 11 ప్రారంభం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, మే 18 అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బలవంతరాయ్ మెహతా జూన్ 11 నుంచి 22 తేదీ వరకు ఆంధ్రదేశంలో ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షునితో సహా పర్యటిస్తారు. జూన్ 11 నాడు ఆదోనినుంచి ప్రారంభించి, ప్రతిజిల్లాలోనూ పర్యటిస్తారు

ప్రజాసభ, రాష్ట్రీయ శాసనసభల స్థానాల నిర్ణయం

నియోజకస్థానాల నిర్ణయ సంఘం ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, మే 18 ప్రజాసభకు, రాష్ట్రీయ శాసనసభలకు 1951 జనాభా లెక్కల ననుసరించి స్థానాలను నిర్ణయించే విషయమై నియోజకస్థానాల నిర్ణయసంఘం చేసిన ప్రతిపాదనలు నేడు ప్రకటింపబడినవి.

ప్రజాసభకు ఎన్నిక కావలసిన స్థానాలను ఇప్పటి 495 నుంచి 500 కు హెచ్చింపదలని సూచింపబడ్డది. రాజ్యాంగసారం ఆ సంఖ్య అంతకు మించరాదు.

ఈ హెచ్చింపు ఈ విధంగా పద్ధతిగా చేయబడింది బొంబాయికి 4, ఆంధ్ర, అదనపు మద్రాసులకు రెంటికీ కలిపి 2, మైసూరుకు 2, తిరుగొచ్చి రాజస్థానులకు రెండేసి స్థానాలు హెచ్చుతాయి. పంజాబు, వింధ్యప్రదేశ్, ఢిల్లీ, హిమాచల ప్రదేశ్ అజ్మీర్‌లకు ఒక్కొక్క స్థానం తగ్గుతుంది.

శాసనసభా స్థానాలను చాలావరకు కూర్చుకుండానే వుంచారు కాని కొన్నిచోట్ల మార్పు అవసరమైందట

ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డాక ఆంధ్రకు 168, మద్రాసుకు 245 స్థానాలు వుంటాయి. బళ్ళారిలో కొంత భాగం మైసూరులో చేరేదృష్ట్యా ఆ శాసనసభ స్థానాలు 117 అని నిర్ణయించారు

ఈ స్థానాల కేటాయింపు ఈ విధంగా జరిగింది రాజ్యాంగం ప్రకారం ప్రజాసభకు గరిష్ఠ పరిమితి ఉండవలసిన స్థానాలు 500 'సి' రాష్ట్రాలలో త్రిపుర, మణిపూర్, కొచ్చి, విలాసపూర్‌లకు 2, 2, 2, 1, వింధ్యప్రదేశ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, అజ్మీర్‌లకు 5, 3, 2, 1, కూర్గుకు 1, భోపాల్‌కు 2, మొత్తం 21 స్థానాలు కేటాయించారు అదిపోను మిగతా 479 స్థానాల సంఖ్యతో 'ఎ', 'బి' రాష్ట్రాల మొత్తం జనాభా భాగిస్తే ఒక్కొక్క స్థానానికి 1,32,983 మంది జనం తేలారు ఇంత మందికి ఒక స్థానం చొప్పున ఆయా రాష్ట్రాల జనాభా ననుసరించి స్థానాల నిర్ణయం జరిగింది పెద్దూలుజనాభాలు, పైగులకు రిజర్వుస్థానాల నిర్ణయం రాజ్యాంగంలోని 330 వ నిబంధ ననుసరించి జరిగింది

ఈ ప్రకారం ప్రజాసభలో ఆయా రాష్ట్రాలకుండే స్థానాలు, రిజర్వు స్థానాలు: ఉత్తరప్రదేశ్ 86, 165, బీహార్ 55, 7, 6, బొంబాయి 49, 5, మద్రాసు 49, 8, పశ్చిమబెంగాల్ 34, 6, మధ్యప్రదేశ్ 29, 4, ఆంధ్ర 28, 41, 1, హైదరాబాద్ 25, 4, రాజస్థాన్ 21, 2, ఒరిస్సా 20, 4, 4, పంజాబ్ 17, 3, మైసూరు 18, 2, తిరుగొచ్చి 11, 2, 1, అస్సాం 12, 1, 2, మధ్యభారత 11, 2, 1, జమ్మూకాశ్మీర్ 6, సౌరాష్ట్ర 6, వింధ్యప్రదేశ్ 5, 1, వింధ్యప్రదేశ్ 5, 1, 1, ఢిల్లీ 3, హిమాచల్ ప్రదేశ్ 2, భోపాల్ 2, అజ్మీర్ 1, త్రిపుర 2, 1, మణిపూర్ 2, 1, కొచ్చి 2, కూర్గు 1, విలాస్‌పూర్ 1

ఆయా రాష్ట్రాల శాసన సభ్యులకు సాధారణ, ప్రత్యేకస్థానాలు: ఉత్తరప్రదేశ్ 430, 78 బీహార్ 330, 41, బొంబాయి 294, 25, 27, మద్రాసు 245, 39, 1, పశ్చిమబెంగాల్ 238, 45, 11, మధ్యప్రదేశ్ 232, 32 27, ఆంధ్ర 168, 22, 4, హైదరాబాదు 175, 26, 8, రాజస్థాన్ 168, 18, 3, ఒరిస్సా 140, 25 28 పంజాబు 119 2 మైసూరు 117, 21, తిరుగొచ్చి 104, 10, అస్సాం 108, 5, 9, మధ్యభారత్ 99, 16, 18 సౌరాష్ట్ర 60, 2, 1, వింధ్య 60, 12.

ఈ ప్రతిపాదనలపై అభ్యంతరములు, విమర్శలు జూన్ 8 లోగా తెలుపుకోవాలి

ప్రజాసభలో ఢిల్లీ స్థానాలను 4 నుంచి 8 కు తగ్గించడానికి సంఘ సభ్యులుగా ఉండిన నూచేతా కృపలానీ మరిద్దరు ఢిల్లీ ఎం ఎల్, ఎ లు అభ్యంతరం చెప్పారు వీరు ముగ్గురూ ఏకగ్రీవంగా విప్రతిపత్తిగా వ్యాఖ్యవ్రాశారు

సూతన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడానికి భారతప్రభుత్వ సంకల్పం

జూన్ మధ్యభాగంలో మద్రాసుకు స్పెషల్ ఆఫీసర్ సుక్తాంకర్ ఆగమనం

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, మే 19 ఆంధ్రరాష్ట్ర విభజన వ్యవహారాల పరిశీలనకు నిమిత్తం భారత ప్రభుత్వం నియమించిన ప్రత్యేకోద్యోగి శ్రీ సుక్తాంకర్ బహుశా జూన్ 2-వవారంలోగాని, 3-వ వారంలోగాని మద్రాసు వెళ్లుతారని తెలుస్తున్నది

మద్రాసు ప్రభుత్వం నియమించిన విభజన సంఘం ఏ నిర్ణయాలు చేసినప్పటికీ, వాటిని పునః పరిశీలించి, సర్వసమగ్రమైన పరీక్ష చేసుకునే అధికారాన్ని ఆంధ్రరాష్ట్ర నూతన ప్రభుత్వానికి ఇవ్వడానికి భారత ప్రభుత్వం నిశ్చయించినట్లుకూడా తెలియవస్తున్నది

ఇది ఇలా వుండగా, మద్రాసు ప్రభుత్వం ఏర్పాటు చేసిన విభజన సంఘం తేల్చిన నిర్ణయాలను పొందుపరుస్తూ నివేదిక ఏదీ స్పెషల్ ఆఫీసర్ శ్రీ సుక్తాంకర్‌కు ఇప్పటి వరకూ రాలేదని రూఢిగా తెలియవచ్చింది

చెన్నరాష్ట్ర విభజనసంఘ కార్యకలాపంలో సహాయం పడడం శ్రీ సుక్తాంకర్‌కు అప్పగించిన ప్రధాన బాధ్యత అని విషయం పాఠకులకు తెలిసినదే ఇప్పటివరకూ చెన్నపట్నం నుంచి ఏవిధమైన నివేదికా అందలేదు కాబట్టి, శ్రీ సుక్తాంకర్ ఇంకా తమ బాధ్యతా నిర్వహణకు ఉపక్రమించలేదనే చెప్పవలసి వుంటుంది.

పరిశిష్ట మద్రాసు రాష్ట్రానికి నూతన ఆంధ్ర రాష్ట్రానికి మధ్య ఆస్తి అప్పుల విభజన తతంగంలో శ్రీ సుక్తాంకర్ భారతప్రభుత్వ ఆర్థికశాఖ యాజమాన్యం క్రింద వ్యవహరిస్తున్నారు.

ఇంతేగాక, ఈ మధ్య కే ఆంధ్రరాష్ట్రవిభజన సంబంధాన్ని పురస్కరించుకొని ఏ ఎల్ సెక్రటేరియట్‌లో స్పెషల్ అకౌంటెంట్ జనరల్‌గా నియమించడం జరిగింది కాబట్టి, వీరి సహాయాన్ని కూడా స్వీకరించి శ్రీ సుక్తాంకర్ చెన్నరాష్ట్ర ఆర్థిక స్థితిగతులను, విభజన వ్యవహారాలను మరీ క్షుణ్ణంగా అవగాహన చేసుకునే అవకాశం లభ్యమవుతుంది.

ప్రస్తుతి పరిస్థితులనుబట్టి చూస్తే, శ్రీ సుక్తాంకర్ బహుశా జూన్ 2 వ వారంలోగాని, 3 వ వారంలోగాని మద్రాసుకు ప్రయాణమై వెళ్ళుతారని భావించవచ్చు

విభజనకలాపం దాదాపు పరిసమాప్తి

మదరాసు, మే 18: ఆంధ్రరాష్ట్రము, తుదరాసురాష్ట్రములమధ్య ఉద్యోగుల విభజనకోసం నియమించబడిన విభజనసంఘం పని చాలవరకు పూర్తి అయినట్లు తెలుస్తున్నది

ఈ విభజనసంఘం వారికి సలహా ఇచ్చే నిమిత్తం ఇండియా ప్రభుత్వం వారు నియమించిన శ్రీ సుక్తాంకర్ ఐ సి ఎస్ ఈ వెలాఖరుకు మదరాసుకు రాగలరనికూడా తెలుస్తున్నది

విభజన సంఘంవారి శిఫారసులు, ఆర్డరు మంత్రులు పరిశీలించిన తరువాత ఇండియా ప్రభుత్వంవారికి పంపే ముందు మంత్రివర్గము పరిశీలిస్తుంది

టునీసియా, మొరాకో సమస్యలు

భద్రతామండలి చర్చా ప్రణాళిక లోచేర్చే విషయమై చర్చ

సమితి కార్యాలయం, మే 19 టునీసియా, మొరాకో సమస్యలను భద్రతామండలి చర్చ ప్రణాళికలో చేర్చే విషయమై అరబ్బు ఆసియా బృంద రాజ్యాల ప్రతినిధులు నిన్న సమావేశమై చర్చించారు మూడుగంటల పైచిలుకు చర్చ జరిగింది కాని నిర్ణయమేమీ జరగలేదు. మరునటి సమావేశం ఎప్పుడుజరగాలో నిర్ణయం కూడా కాలేదు

రైల్వే శతాబ్ది ప్రదర్శనం

రైలుబళ్ళలో దేశంఅంతటా తిరిగే ఏర్పాటు

నాగపూర్, మే 19: రైల్వేల శతాబ్ది సందర్భంలో ఏర్పాటుచేసిన ప్రదర్శనాన్ని అన్ని ప్రాంతాలవారూ చూసేందుకువీలుగా రైళ్లలో ఏర్పాటు చేస్తున్నారు మీటరుగేజి ప్రాంతాలకు ఒక రైలులోనూ, బ్రాడ్ గేజి ప్రాంతాలకొక రైలులోను ఈ ప్రదర్శనం ప్రయాణం పాగిస్తుంది

బ్రాడ్ గేజి ప్రదర్శనం బండి జూన్ 15 న ఢిల్లీలో బయలుదేరి నాగపూర్, జబ్బల్‌పూర్, హైదరాబాదు, పూనా మొదలైనచోట్ల ఒకటి రెండేసి రోజులు నిలుస్తూ అనుక్రమంగా జూలై 28 కి బొంబాయి చేరుతుంది. తిరిగి పశ్చిమ, ఉత్తర, తూర్పు, దక్షిణ రైల్వేలకుపోయి ఇదంబరు అఖరుకు సంచారం ముగిస్తుంది

మీటర్ గేజి ప్రదర్శనం బండి, కజ్యాయ్ రైల్వేలో బయలుదేరి పశ్చిమ, మధ్య, దక్షిణ రైల్వేలలో సంచారం చేస్తుంది

ఎలిజబెత్ రాణి పట్టాభిషేకం

—(o)—

ఉత్సవాలు అనవసరమని ఢిల్లీ ఆదేశం

మదరాసు మే 18: ఎలిజబెత్ రాణి పట్టాభిషేక మహోత్సవం సందర్భమున జూన్ 2 వ తేదీన ఉత్సవాలేమీ జరుపవలసిన అవసరంలేదని ఇండియా ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

ఈ అభిప్రాయాన్ని మదరాసు ప్రభుత్వం కార్పరేషన్, రాష్ట్రంలో మునిసిపలు కమిషనర్లు తమ సభ్యులకు జిల్లాబోర్డు అధ్యక్షులకు తెలియజేసింది. అరోజున యూనియన్ జాక్ ఎగురవేయవలసిన పనిలేదు అయితే యునైటెడ్ కింగ్‌డం డిప్యూటీ హైకమిషనర్ చేసే పట్టాభిషేక ఉత్సవంలో అధికారులు పాల్గొనవచ్చును.

ఈ వుత్తర్వును పంచాయతీల దృష్టికి తీసుకొని రావలసిందిగా అన్ని స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టరు సహ ప్రభుత్వం ఆదేశించింది.

ప్రముఖుల విజ్ఞప్తి

హిందూపురం, మే 18 స్థానిక ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి బి జి నరసింహయ్యగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది అనంతపురంజిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి వుప్పుడు ఎమ్ రామచంద్రరావుగారు ప్రస్తుత రాజకీయాలనుగురించి, తమ పార్టీ ఆశయాలనుగురించి విపులంగా సుదీర్ఘంగా మాట్లాడారు మద్రాసునగర భవితవ్యం గురించి ఆందోళన విరమించబడలేదనీ సమయం చూచుకొని ఇంకా ఉధృతంగా ఉద్యమం పొగిందబడగలదనీ అన్నారు. విజయవాడ - గుంటూరుల మధ్య రాజధానిని ఏర్పాటు చెయ్యాలనీ, అనంతపురంలో హైకోర్టు నెలకొల్పవలెననీ జూన్ ఒకటవ తేదీన జరుగనున్న సమావేశంలో తీర్మానించవలసింది గా ఆంధ్ర శాసన సభ్యులకు విజ్ఞప్తిచేశారు. పిఠాపురం, గండికోట, కైరవాడితిప్ప ప్రాజెక్టులు, తుంగభద్ర ఎగువకాలువ నిర్మాణాలు పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసినవి, ఎగువ కృష్ణా ప్రాజెక్టుల్ని నిర్మించవలసినవి ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఒక తీర్మానం చేశారు హైద్రాబాదు సంస్థానాన్ని విభజించి హైద్రాబాదు రాష్ట్రానికి విశాలాంధ్ర యేర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ మరొక తీర్మానం చేశారు

సభాధ్యక్షులు ప్రసంగిస్తూ విజయవాడ-గుంటూరు పట్టణాల మధ్యఆంధ్ర రాజధాని ఏర్పాటు చేస్తేమరొక ప్రధాన నగరం ఏర్పడగలదనీ, దానికి అమరజీవి శ్రీరాములుగారి పేరిట శ్రీరాములనగర్ అని నామకరణం చేయవలసి వస్తుందనీ లక్ష్మీనారాయణగారి కృతజ్ఞతాభివందనాలతో సభ ముగిసింది.

అనకాపల్లిలో శాసనసభ్యుని విజ్ఞప్తి

అనకాపల్లి, మే 18 స్థానిక పురపాలక సంఘ అధ్యక్షుడు నడివాడ వరసింహమూర్తిగారి అధ్యక్షతన విజ్ఞప్తి పొయం కాలం ఈ పట్టణంలోని గాంధీమార్కెట్టులో పెద్ద బహిరంగసభ జరిగింది. మద్రాసు శాసనసభ్యులు శ్రీ గోవిందరావుగారు సభలో ప్రసంగించుతూ ప్రజలందరికీ అందుబాటులో వున్న విజయవాడ ఆంధ్రరాజధాని కంటియు తగివున్నదన్నారు. కమ్యూనిస్టులు విజయవాడ ఆంధ్ర రాజధాని కావాలంటున్నారు కనుక అందుకు వ్యతిరేకంగా వ్యవహరించడమే కర్తవ్యమని కాంగ్రెసువాదు భావించడం పనుంజసంకాదని కూడా గోవిందరావుగారు తమ ప్రసంగంలో అన్నారు (స్వ వి)

జపాన్‌ప్రధాని పదవి

తిరిగి షిగేరు యోషిడా ఎన్నిక

టోక్యో, మే 19: జపాన్ ప్రధాన మంత్రిగా మళ్ళీ షిగేరు యోషిడా ఇవ్వాళ ఎన్నికఅయారు ఈయనకు 74 ఏండ్లు ఈ యన ప్రధానిపదవి వహించడం ఇది రెండవ సారి ఈ గౌరవము ఈయన కొక్కనికే దక్కింది.

అగ్రరాజ్య సమావేశం: చర్చిల్ జవాబు

లండన్, మే 18 అగ్రరాజ్య సమావేశం గురించి వారంరోజుల క్రితం తాము చెప్పినదానిని మించి ఇప్పుడు చెప్పేదేమీ లేదని బ్రిటిషు ప్రధాని చర్చిల్ ఇవ్వాళ కామన్సులో ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

డా రామమనోహర లోహియా

హైదరాబాదు, మే 18 డాక్టరు రామమనోహరలోహియా గారు ఏదో సాంతి పనిమీద బొంబాయి నుంచి ఇక్కడికి వచ్చారు ఇక్కడ మూడు రోజులుండి 20 వ తేదీవారు కలకత్తా కు వెళ్లుతారు.

విజయవాడవద్ద కృష్ణానదీ తీరంలో రాజధాని: అనంతపురంలో హైకోర్టు

శాసనసభ్యులకు రాయలసీమ ప్రజాసోషలిస్టుపార్టీ

ఇరవతదేశ తీర్మానం ప్రతిపదికగా కొరియా యుద్ధ విరమణ చర్చలు?

టోక్యో, మే 19 కొరియా యుద్ధవిరమణ సంభాషణలు, సమితి సైన్యాధికారుల కోరికపై 25 వ తేదీకి వాయిదావేశారు

శనివారంనాడు సమితి కోరికపైనే ఇవి బుధవారానికి వాయిదా వేయబడ్డాయి ఇప్పుడీ కొత్త వాయిదా కూడా కమ్యూనిస్టుపక్ష సంధానోద్యోగులు సమ్మతించారు

వ్యవసాయదారు కాబోయే రాయబారి

వెల్లింగ్టన్, మే 19 ఆస్ట్రేలియా, న్యూజిలాండులకు భారతదేశ హైకమిషనర్‌గా వుంటున్న కె ఎస్. దులీప్ సింహజీ త్వరలో ఆ పదవినుంచి విరమించనున్నారు భారతదేశం వారికి ఆయన వ్యవసాయదారు కాబోతున్నట్లు తెలియచేశారు జామ్‌నగర్‌లో కొనుక్కొన్న ఎస్టేటులో తూరగాయలూ, పప్పుదినుసులూ పండిస్తారట

తూర్పుపాకిస్థాన్ భాషా ఉద్యమనాయకుల విడుదల

ఢాకా, మే 19 "గత సంవత్సరం ఫిబ్రవరిలో భాషా ఉద్యమ సందర్భమున అరెస్టయిన తూర్పు బెంగాలు ఎసెంబ్లీసభ్యులు ఖైయిరట్ హుస్సేను, శ్రీ గోవిందలాల్ చెటర్జీగారలు నిన్న ఢాకా సెంట్రల్ జైలునుండి విడుదలఅయినారు. ఖైయిరట్ హుస్సేను ఆవామీ ముస్లిములీగు ప్రముఖసభ్యుడు శ్రీ గోవిందలాల్ చెటర్జీగారు తూర్పు బెంగాలు ఎసెంబ్లీ కాంగ్రెసు ప్రతిపక్ష వర్గ ప్రధాన సమావేశకర్త

సమితి ప్రతిపాదన జారవిడుపు

సంభాషణలు తిరిగి ప్రారంభమైనప్పుడు సమితి సైన్యాధికారులు గత డిసెంబరు 8-వ సమితి చేసిన (భారతదేశ) ప్రతిపాదనకే ఆధారంగా పెట్టుకొంటారని విశ్వసనీయంగా తెలుస్తున్నదని న్యూయార్కునుంచి పి టి ఐ విలేఖరి వ్రాశాడు

సమితిలో భారతదేశ శాశ్వత ప్రతినిధి రాజేశ్వర దయాల్ ఇవ్వాళ కూడా తమ సంప్రతింపుల సమితి నూతన ప్రతిపాదన ఆధారంగా కాక, లోగడ చేసిన తీర్మానం ఆధారంగానే సాగించారు. అమెరికా ప్రతినిధి వర్గంలోని బాగ్వెల్, రాబర్టసూ, బిటిమ ప్రతినిధి గ్లాడ్విన్ జెస్సూ, చాలామంది ఆసియా దేశాల తదితర ప్రతినిధులను ఆయన కలుసుకొన్నారు డిసెంబరు 8 వ తేదీ తీర్మానంపైనే దృష్టి కేంద్రీకృత మయేటట్లు సకల ప్రయత్నాలూ జరగాలనే నూతన అమెరికా ప్రతినిధులతో సహా ఎవ్వరూ అభ్యంతరం చెప్పలేదని భారతీయ వర్గాలద్వారా తెలిసింది

పాక్ శరణార్థిశాఖ మంత్రికి అజిత్ ప్రసాద్ లేఖ

కరాచీ, మే 18: పాకిస్థాన్ శరణార్థి శాఖామంత్రి మహబూబ్ ఖురాషీకి భారత శరణార్థి శాఖామంత్రి అజిత్ ప్రసాద్ లేఖనుపద్దు నుంచి ఒక సందేశం వచ్చిందని పి టి ఐ. వారికిపమ్మకంగా తెలుస్తున్నది లేఖలోని విషయాలు కెంటనే లభ్యమవుతుంటే లేదు.

అమలాపురంలో త్వరలోనే టెలిఫోన్ సౌకర్యం ఏర్పాటు

భారతప్రభుత్వ తంతి తపాలాశాఖ నిర్ణయం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, మే 18 అమలాపురంలో పబ్లిక్ కాల్ ఆఫీసు (పబ్లిక్ టెలిఫోన్)ను పెట్టవలసిందిగా తంతి తపాలాశాఖవారిని శ్రీ పల్లారెడ్డినాయుడు యం పి (రాజమండ్రి) కోరారు. తూర్పుగోదావరిజిల్లాలో మారుమూల ముఖ్యమైన కాలాలు (సెంట్రల్ జెల్లా) ఇతర ప్రపంచంతో సంబంధంలేకుండా ఉంటున్నవి అమలాపురం రెవెన్యూ డివిజన్‌కు కేంద్రపట్టణమైనా అక్కడ టెలిఫోన్ సౌకర్యాలులేవు తంతితపాలాశాఖ వారు అమలాపురానికి టెలిఫోన్ సౌకర్యం కల్గించడానికి తక్షణం చూస్తున్నట్లు తెలుస్తోంది.

ఇండియా-పాకిస్థాన్లమధ్య ప్రయాణ సౌకర్యాలు

తూర్పు బెంగాలు అల్పసంఖ్యాకులకు 15,000 ఎమర్జెన్సీ సర్టిఫికెట్లు

కలకత్తా, మే 18 గత ఆర్నెలలో ఇండియా-పాకిస్థాన్ల మధ్య ప్రయాణాలకు పాస్‌పోర్టు పద్ధతి అమలులోకి వచ్చిన తరువాత ఢాకాలోని హైకమిషనరు దాదాపు 15 వేల తూర్పు బెంగాలు కుటుంబాలకు ఎమర్జెన్సీ సర్టిఫికెట్లు యిచ్చారు ఈ కాలంలో కలకత్తాలోని పాకిస్థాన్ డిప్టీ హైకమిషనరు 67 వ బెంగాలు కుటుంబాలకు ఎమర్జెన్సీ సర్టిఫికెట్లు యిచ్చారు

ఇండో పాకిస్థాన్ పాస్‌పోర్టు నిబంధనలక్రింద ఈ సర్టిఫికెట్లు యిస్తున్నారు.

పెప్సూ మాజీ మంత్రి అరెస్టు

పాటియాలా, మే 18: యూనైటెడ్ ప్రంటు మంత్రి వర్గంలో రెవిన్యూ మంత్రిగా వుండిన ధాదారీరాయ్‌సింగ్ కిటి పాయింకాలం యిక్కడ అవినీతి నివారణ చట్టం క్రింద అరెస్టయినాడు

ఎన్నికలలో నీతి బాహ్యమైన పనులు చేసినందుకుగాను అరెస్టులు తీయవలసిన పక్షంలో నాకు ఎన్నికల విచారణ సంఘంవారు నిర్ణయించి వుండిరి

భారతదేశానికి బర్మా వర్తక రాయబారం

న్యూఢిల్లీ, మే 18: వస్తు మార్పిడి పద్ధతి ననుసరించి బర్మీస్ బియ్యం బదులు భారతదేశం బర్మాకు రేయస్తులు సప్లయి చేయగలదు అంటోంది అని తెలుసుకోడానికి ఒక బర్మీస్ ప్రభుత్వ వాణిజ్య రాయబారవర్గం జూన్ మొదటివారంలో భారతదేశానికి వస్తుంది

ఈ రాయబారవర్గంలో ఇద్దరు బర్మీస్ మంత్రులు వుంటారని తెలుస్తున్నది.

రాష్ట్రంలో సాగించిన క్షామ నివారణకృషి

చర్చలకై రాష్ట్రప్రభుత్వానికి ఢిల్లీ ఆహ్వానం?

మదరాసు, మే 18 మదరాసు రాష్ట్రంలో అమలుజరిగిన క్షామ నివారణ కార్యక్రమముగురించి చర్చించుటకు ఉద్యోగుల నెవరినైనా ఢిల్లీకి పంపవలసిందిగ ఇండియా ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది

రాష్ట్ర క్షామ కమిషనర్ శ్రీ ఎస్ హెజ్మాడీ, సైప్లాన్స్ కార్యదర్శి శ్రీ టి ఎ వర్గీస్ ఈ వారంలో బయలుదేరి ఢిల్లీవెళ్లి క్షామనివారణ కోసంఅయిన ఖర్చుల వివరాలు తెలియజేస్తారు

ఈ సందర్భంలోనే వీరు తమిళ జిల్లాలలోని క్షామప్రాంతాల్లో నిర్వహించవలసిన క్షామనివారణ కార్యక్రమముగురించికూడ కేంద్రప్రభుత్వంతో సంప్రదించగలరనికూడ తెలుస్తున్నది ఇటీవల యూనియన్ వాణిజ్య మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి కొన్ని తూర్పుతీరప్రాంతాలలో పర్యటించివున్నారు

రాష్ట్రప్రభుత్వం 1952 1953 లో క్షామనివారణకోసం రు 10 కోట్లు ఖర్చుపెట్టి సహాయము చేయవలసిందని కేంద్రప్రభుత్వాన్ని కోరింది

ఢిల్లీకి హెజ్మాడీ ప్రభృతుల ప్రయాణం

క్షామనివారణ పనులపై సంజాయిషీ: ఆర్థికమంత్రి ప్రకటన

మదరాసు, మే 19 క్షామపరిస్థితులు ఇల్లాగే వుండే పక్షాన ఈ సంవత్సరంకూడ నిరుపేదలకు మధ్యేశరు 10 కోట్ల వరకు ఎక్కువ అవసరమౌతుందనీ అల్లాగాకుండా కాలమానం పర్యంగా వుండేపక్షాన రెండున్నర కోట్లవరకు అధికంచినగడ్డుకాలం దాటిపోగల మని ఆశిస్తున్నామనీ ఆర్థికమంత్రి శ్రీ కె సుబ్రహ్మణ్యం ఇవ్వాళ విలేఖరులతో అన్నారు

ఇండియా ప్రభుత్వంవారి పిలుపును బట్టి మదరాసు ప్రభుత్వ ఉద్యోగులు ఢిల్లీవెళ్లి రాష్ట్రంలోని స్థితిగతులను వారికి వివరపర్చగలరనీ, రేపు ఉదయం బయలుదేరి రివిన్యూలోన్లు పభ్యుడు "శ్రీ వి ఎస్ హెజ్మాడీ, ఆర్థిక శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ రంగాచారి ఢిల్లీవెడుతున్నారనీ" కూడ ఆర్థిక మంత్రి అన్నారు

"వీరు ఢిల్లీలో రాష్ట్ర స్థితిగతులను తెలుపుటయేగాక క్షామనివారణకొరకు ఇంతవరకు అయిన ఖర్చుకు సంజాయిషీ చెప్పి, ఇంకా ఎంతవరకు సహాయం కావలసివుంటుందో కేంద్రమునకు తెలియజేస్తారు అడగలేదు గాని సమ్యాభివృద్ధి కార్యక్రమంక్రింద కేంద్రం మంజూరు చేసి పూరిగ వినియోగించుకోకుండా వదులుకున్న సుమారు 6½ కోట్లను ఎటువంటి మరతులు పెట్టకుండా ఇచ్చినా పక్షే ఎక్కడనుండి ఏ విధంగా ఇచ్చినా కావలసింది ధన సహాయం" అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

దక్షిణాదిన పైర్ల స్థితి గురించి చెపుతూ పేలం, కోయంబత్తూరు జిల్లాలలో

(3-వ పేజీ చూడుడు)

తుంగభద్ర ప్రాజెక్టు నిర్వహణపై చర్చలు: మంత్రులకు ఢిల్లీ పిలుపు

హైదరాబాదు, మే 19: ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగబోతున్నది కాబట్టి తుంగభద్ర ప్రాజెక్టులో మిగిలిన భాగాన్ని పూర్తి చేయుటకు చేయవలసిన ఏర్పాట్లను గురించి చర్చించుటకుగాను తత్సంబంధమైన రాష్ట్రాల మంత్రులను ప్లానింగు కమిషనువారు ఆహ్వానించినట్లు ఇవ్వాళ యిక్కడ సమ్మకంగా తెలియవచ్చింది హైదరాబాదు తరఫున ఈ పథకు ఆర్థిక మంత్రి డాక్టరు జి యస్ మేల్కోటేగారు హాజరవుతారు ఈ పథ ఢిల్లీలో ఈనెల 28 వ తేదీన జరుగనున్నది రాష్ట్రంలోని మేజరు ప్రాజెక్టులపై అజమాయిషీ వహించిన చీఫ్ ఇంజనీయరు పాపయ్యగారుకూడ యీ పథకు హాజరవుతారు.

టునీసియా, మొరాకో సమస్యలు

భద్రతామండలి చర్చా ప్రణాళికలోచేర్చే విషయమై చర్చ

సమితి కార్యాలయం, మే 19 టునీసియా, మొరాకో సమస్యలను భద్రతామండలి చర్చ ప్రణాళికలో చేర్చే విషయమై అరబ్బు ఆసియా బృంద రాజ్యాల ప్రతినిధులు నిన్న సమావేశమై చర్చించారు మూడుగంటల పైచిలుకు చర్చ జరిగింది కాని నిర్ణయమేమీ జరగలేదు. మరునటి సమావేశం ఎప్పుడుజరగాలో నిర్ణయం కూడా కాలేదు

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ వైశాఖ శుక్ల పంచమి
1953 సం॥ మే 20 బుధవారం
బుధ పంచమి ప 10 39 ఆర్ద్ర ప 11 16
వర్జ్యం లా 12.44 ల 2.32 కు.
శుక్ల అష్టమి మే 21 గురువారం
గురు అష్టమి ప 1 2 మఘ ప 2.13 వర్జ్యం
రా 11.14 ల 1.3 కు.

ఆంధ్రపత్రిక

ఉదయమున మొదటిదిన పత్రిక
ముద్రణమును తన సమకూర్చుట గాని లా
పొరపాటుల సవరించుటకును కలాయమును
సరళతత్కరణమును కెల్లవే (మనోహరము)

శ్రీ విజయ సం॥ వైశాఖ శుక్ల పంచమి
బుధవారం

మొదటి రెండు సంవత్సరాలు

పంచవర్ష ప్రణాళిక పూర్తిగా అమలు జరిగితే మన ఆర్థిక సాంఘికవ్యవస్థ పూర్తిగా మారిపోతుందనేటంత మనాయకుల నిరంతర ప్రచారంవల్ల కల్గింది ప్రణాళిక ఎప్పుడు పూర్తి అవుతుందా అని ప్రజా సామాన్యం ఆత్రంతో వున్నది మొదటి రెండు సంవత్సరాల్లోనూ ఈ ప్రణాళికను అనుసరించి జరిగినకృషి తృప్తికరంగా వున్నా ఫలితాలు ఆశాభంగం కల్గించినవి పంచవర్ష ప్రణాళిక పూర్తిగా అమలు జరుగుతుందా అన్న అనుమానంకూడా కలుగుతున్నది ముఖ్యంగా మద్రాసు రాష్ట్రం విషయం చూస్తే తుంగభద్ర, మాచ్‌ఖండ్ ప్రాజెక్టులు పూర్తికావడం మించి, రాబోవు మూడు సంవత్సరాల్లోనూ మరే ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం కాదని స్పష్టమౌతున్నది. కేంద్రప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిన పథకాలను అమలు జరిపే నిమిత్తం మద్రాసు రాష్ట్రానికి ఇరవై కోట్ల రూపాయల గ్రాంటు ఇవ్వ నిశ్చయించింది ఈ మొత్తంలో మొదటి రెండు సంవత్సరాల్లో నే దాదాపు పదహారున్నర కోట్ల రూపాయలు మద్రాసు రాష్ట్రానికి ముట్టింది అయినా తుంగభద్ర ప్రాజెక్టు పూర్తికాలేదు మాచ్‌ఖండ్ ప్రాజెక్టుపని ఇంకా మందకొడిగానే సాగుతున్నది తుంగభద్రా ప్రాజెక్టు మెట్టకాలువ పని ప్రారంభం కానే లేదు. కృష్ణానదిపై ఏదో ఒక ప్రాజెక్టు ఈ అయిదు సంవత్సరాలలో ప్రారంభం కావాలని ప్లానింగ్ కమిషన్ నిర్ణయించింది కృష్ణానది లోయ అభివృద్ధి ప్రాజెక్టులు యింకా పగిలేల దశలోనే వున్నవి

మిగిలిన మూడు సంవత్సరాలలోనూ మద్రాసుకు కేంద్రంనుంచి లభించగల ఆర్థిక సహాయం మూడున్నరకోట్లు మాత్రమే ఈ ప్రణాళిక పూర్తిగా అమలు జరపడానికి రాష్ట్రప్రభుత్వం దాదాపు నూటనలభై కోట్ల రూపాయలను ఖర్చుచేయవలసి యుండెను 1951-54 సంవత్సరాలకు ఈ రాష్ట్రప్రభుత్వం నుమారు ఎనభై కోట్లరూపాయలను ఖర్చుచేసింది 1951-52 సంవత్సరంలో కంటే 1952-53 సంవత్సరంలో ఎక్కువ ఖర్చు చేసినా 1953-54 సంవత్సరంలో ఖర్చుచేయ సంకల్పించిన మొత్తం ప్రణాళికి మొదటి ఖర్చులో చేసిన మొత్తంకంటే తక్కువగా వున్నది. రాష్ట్ర ఆర్థిక స్థితి రానురాను అధ్వాన్నమవుతున్నది. రాష్ట్రప్రభుత్వానికి వాణిజ్యపన్నులక్రింద, ముఖ్యంగా అమ్మకం పన్ను క్రింద ఎక్కువ ఆదాయం వస్తూ వుండేది ఈ సంవత్సరం ఈ ఎద్దుక్రింద ఆదాయం చాలా తగ్గినట్లు వాణిజ్య పన్నుల మంత్రి శ్రీ ఎటా భిరామారావుగారు గతవారం చెల్లడించారు. రాష్ట్రముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి కూడా దాదాపు ఆరుమాసాలుగా రాష్ట్ర ఆర్థిక స్థితి చాలా ఆందోళనకరంగా వుందని పనిగట్టుకు ప్రచారం చేస్తున్నారు కేంద్రంనుంచి ఎక్కువ ధనసహాయం పొందటమే ఈ ప్రచారోద్దేశ్యమో లేక ఈ ఆందోళనకు రాజకీయ కారణాలేమైనా వున్నవో చెప్పలేము

ఏమైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం తృప్తికరంగా లేదనీ, పందవర్ష ప్రణాళికలోని ఇతర ప్రాజెక్టులను వేటినీ రాష్ట్రప్రభుత్వం అమలు చేయలేదని ప్లానింగ్ కమిషను మొదటి రెండు సంవత్సరాల ఫలితాలను వివరిస్తూ ప్రచురించిన నివేదిక స్పష్టంచేస్తున్నది 1951-56 సంవత్సరాల్లో మద్రాసు ప్రభుత్వం ఈ ప్రణాళికను అమలుపరచే నిమిత్తం దాదాపు 94 కోట్ల రూపాయిలనుసంపాదింపవలసియుండెను 1951-53 సంవత్సరాల మధ్యకాలంలో ఇందు నిమిత్తం మూడుకోట్ల రూపాయలను మాత్రమే సేకరింపకల్గింది

ఆంధ్రరాష్ట్రం ఏర్పడినున్న ఈసమయంలో మద్రాసు రాష్ట్ర ఆర్థికస్థితి ఈ విధంగా క్షీణించడంవల్ల ఆంధ్ర ప్రాంతంలో ప్రారంభం కానున్న ప్రాజెక్టుల పని పూర్తిగా పనుకబడే ప్రమాదం ఏర్పడింది కృష్ణా లోయ అభివృద్ధి ప్రాజెక్టుల పరిశీలన కార్యక్రమం కూడా ఆంధ్రరాష్ట్రం ఏర్పడే లోపున పూర్తి అయ్యేటట్లు కన్పించదు. కనుక మద్రాసు రాష్ట్ర ఆర్థికసమస్యలను పరిష్కరించే సందర్భంలో కేంద్ర ప్రభుత్వం, మరొక నాలుగు మాసాల్లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడనున్నదన్న విషయాన్ని గుర్తుంచుకోవలసి వుంటుంది

దేశ మొత్తం, ఆర్థికస్థితి, ఈ రాష్ట్ర ఆర్థికస్థితికంటే మెరుగ్గానే వుంది కేంద్రప్రభుత్వం తన బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించింది ఆర్థిక కమిషనుతీర్పువల్ల రాష్ట్రాల ఆదాయం పెరిగి, కేంద్ర ప్రభుత్వాదాయం తగ్గినప్పటికీ రాష్ట్రాలకంటె, కేంద్ర ప్రభుత్వమే ప్రణాళిక విధించిన బాధ్యతలను తృప్తికరంగానిర్వర్తించింది రాబోవు మూడు సంవత్సరాలలోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా 1485 కోట్ల రూపాయిల ఖర్చునుభరించవలసివుంటుంది 1953-54 అందవాల ప్రకారం మిగతా మూడు సంవత్సరాల్లోనూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరు వందల కోట్ల రూపాయిలకు మించి ఈప్రణాళిక అమలుకు ఖర్చు చేయలేవు ఇతరవిధాల 290 కోట్ల రూపాయిలు లభించవచ్చును అయినా ఇంకా ఆరు వందల కోట్లరూపాయలలోటు వుంటుంది ఈ మూడు సంవత్సరాలమీదా ఈ మొత్తంవిదేశాల సహాయంవల్ల లభించవలసివుంటుంది ఈ మొత్తం లభించకపోతే 1954-55 కే దేశంలో లభించగల మొత్తం అయిపోయి 1955-56 సంవత్సరంలో పని ఆశించవలసిన పరిస్థితి ఏర్పడగలదు. ఈ మూడు సంవత్సరాల్లోనూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ దాదుపుచేసి ఇందులో కొంతమొత్తాన్నయినా సేకరించలేకపోయిన ప్రస్తుతంమద్రాసు రాష్ట్రంలో వున్న పరిస్థితులే దేశమంతటా ఏర్పడవచ్చును

ఆంధ్ర శాసనసభ

ఆంధ్ర రాష్ట్రానికి ఒకే శాసనసభ వుంటుంది అనే విషయం మార్చి 25 న నిర్ధారణ అయింది తిరిగి ఎన్నికలు జరిగే వరకూ అసెంబ్లీతో పాటు ఆంధ్రకు కౌన్సిల్ కూడా వుండాలని కొందరు ఆందోళన చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వ నిర్ణయంలో మార్పేమీ లేదు బల్లారి తాలూకా పూర్తిగా మిగతా ఆరు తాలూకాలతో పాటు మైసూరు సంస్థానంలో చేరే ఎత్తులో ఆంధ్రరాష్ట్ర జనాభా రెండుకోట్ల అయిదు లక్షలుంటుంది, అనీ ఈ జనాభానుబట్టి ఆంధ్రకు ప్రజాసభలో 28 స్థానాలు లభిస్తవనీ నియోజకవర్గాల నిర్ణయ సంఘం సూచించింది రాష్ట్ర అసెంబ్లీకి ఈ మొత్తానికి అరు రెట్లు స్థానాలుండాలని ఈ సంఘం అభిప్రాయపడింది ఆ ప్రకారం ఆంధ్ర అసెంబ్లీలో 168 మంది సభ్యులు మాత్రం వుంటారు. ఒకటిన్నర కోటి జనభాగల రాజస్థాన్ అసెంబ్లీలోనూ 168 మంది సభ్యులుంటారు ప్రజాసభలో రాజస్థాన్‌కు 21 స్థానాలేవున్నప్పటికీ రాష్ట్ర అసెంబ్లీలో మాత్రం 168 స్థానాలుండటం కొంత విపరీతంగా కన్పిస్తుంది అలాగే ఒకకోటి 86 లక్షల జనాభాగల హైదరాబాదు సంస్థానానికి ప్రజాసభలో 25 స్థానాలు లభించడం,అసెంబ్లీలో 175 స్థానాలు ఏర్పడ్డం కూడా విపరీతంగానే వుంది.

నియోజకవర్గాల నిర్ణయసంఘం రాష్ట్రాలఅసెంబ్లీలసంఖ్యా బలాన్ని నిర్ణయించడంలో ఒకే సూత్రాన్ని అనుసరించ లేదు కొన్ని రాష్ట్రాల విషయంలో ఆ రాష్ట్రాలకు ప్రజాసభలో గల స్థానాలకు అయిదు రెట్లు అసెంబ్లీలో స్థానాలను కల్పించింది మరికొన్ని రాష్ట్రాల విషయంలో ప్రజాసభ స్థానాలకు ఎనిమిది రెట్లు స్థానాలను రాష్ట్ర అసెంబ్లీలో కల్పించింది ఆంధ్ర అసెంబ్లీ స్థానాల నిర్ణయించడంలో మాత్రం నియోజకవర్గాల నిర్ణయసంఘం అనుసరించిన విధానం ఏమాత్రంసబబుగా లేదు. రాజస్థాన్ విషయంలో వర్తింపజేసిన సూత్రాన్నే ఆంధ్ర రాష్ట్ర విషయంలో వర్తింపజేస్తే ఆంధ్ర అసెంబ్లీ కి 224 స్థానాలు ఏర్పడియుండేవి అలాగే హైదరాబాదుకు వర్తింపజేసిన నిష్పత్తి ఆంధ్రకు వర్తింపజేసి నప్పటికీ అసెంబ్లీలో 196 స్థానాలు ఏర్పడివుండేవి 'ఎ' తరగతి రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్‌లకు వర్తింపజేసిన 8,7 నిష్పత్తినిగాని రాజస్థాన్, హైదరాబాద్ 'బి' తరగతి రాష్ట్రాలకు వర్తింపజేసిన 8,7 నిష్పత్తినిగాని వర్తింపజేయక ఆంధ్రరాష్ట్రం విషయంలో ప్రత్యేక నిష్పత్తిని ఎందుకు నిర్ణయించవలసివచ్చిందో బోధపడడం లేదు

ఆంధ్రకు కౌన్సిల్ వుండదని నిర్ధారణ అయినప్పుడు ఆంధ్ర అసెంబ్లిస్థానాలను 168 కిమించి ఏర్పాటుచేయడం అవసరమన్న సామాన్య న్యాయాన్ని కూడా ఈ కమిషను గుర్తించ లేక పోయింది పైగా ఈ కమిషను విచారణ చేస్తూ వుండగా న్యాయమూర్తి శ్రీ మిశ్రా బల్లారి తాలూకాను విషయమై విచారణ జరుపుతూ వుంటే, కమిషనువారు బల్లారి తాలూకాను ఆంధ్ర లో చేర్చకపోవడమేగాక మైసూరులో చేర్చారు దీన్నిబట్టే కమిషను ఆంధ్ర అసెంబ్లీ బలాన్ని నిర్ణయించడంలో న్యాయానికి కట్టుబడలేదని స్పష్టమౌతుంది

ఈ కమిషన్ ప్రతిపాదనలపై విమర్శలను జూన్ 3 లోపుగా తెలుపవచ్చును ఈ ప్రతిపాదనలపై వచ్చిన విమర్శల ఎత్తిన్యాయ వీటి సవరణ ఎంతవరకు అవసరమో నియోజకవర్గాల సంఘం తిరిగి పరిశీలించగలదు కనుక ఆంధ్ర అసెంబ్లీ స్థానాలను అధమం 224 వరకైనా పెంచాలని నియోజకవర్గాల నిర్ణయసంఘానికి సద్బుద్ధి కల్గించాలి

నియోజకవర్గాల నిర్ణయసంఘానికి తెలియజేయాలి

శ్యామప్రసాద్ ముఖర్జీ కేసు దర్యాప్తు

స్వయంగా రానవసరంలేదని మేజిస్ట్రేటు నిర్ణయం

న్యూఢిల్లీ, మే 18: 144 సెక్షన్ ఉల్లంఘించి డా॥ ముఖర్జీ, ఇంకా 12 మంది ఢిల్లీలో ఊరేగింపుచేశారని ఆరోపణపై విచారణ జరిగే సమయమున డా॥ముఖర్జీ, శ్రీ వైద్యనుదత్తు స్వయంగా కోర్టులో హాజరుకావక్కరలేదని ఢిల్లీ అడిషనల్ జిల్లామేజిస్ట్రేటు ఉత్తరువు చేశాడు

ఈ యిద్దరిని జమ్మూ, కాశ్మీర్ ప్రభుత్వంవారు నిర్బంధించారు.

ప్రాసిక్యూషన్ హాజరును, ప్రతివాదుల హాజరును కలిసిరావలసిన సమయమున డా॥ ముఖర్జీ, వైద్యనుదత్తు స్వయంగా హాజరు కావనవసరంలేదని, వీరిద్దరి తరఫున్యాయవాదులు ప్రత్యుపస్థితి సమయమున మాత్రము వారు కోర్టులో తప్పక హాజరుకావాలని మేజిస్ట్రేటు ఉత్తరువు చేశాడు

ముద్దాయి పరోక్షముగ విచారణగాని జరగాల్సిన సందర్భాల్లో క్రిమినల్ ప్రొసీజరు కోడ్ సెక్షన్ 540 ఏ ప్రకారము మేజిస్ట్రేటుకు యిస్తున్న అధికారాలను కోర్టువారు చిలాయించాలని ప్రతివాదుల న్యాయవాది కోరగా కోర్టువారు పైవిధంగా ఉత్తరువు చేశారు

మే 18 న ఈయిద్దరు ముద్దాయిలను కోర్టులో హాజరుపెట్టాలని మేజిస్ట్రేటు జమ్ము, కాశ్మీరు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి ఉత్తరం వ్రాశాడు తన ఉత్తరంలో మేజిస్ట్రేటు యిలా చెప్పుతున్నాడు డా॥ ముఖర్జీ గురుదత్తుగారలను జమ్మూ, కాశ్మీరు ప్రభుత్వం నిర్బంధించింది వారు తెలుపుతున్నది మార్చి 6 న వీరిద్దరు ప్రజాపరిషత్తు ఉద్యమ సందర్భమున నిషేధాజ్ఞను ఉల్లంఘించి ఊరేగింపు చేశారని ఆరోపణను విచారించాల్సిందని పంజాబు హైకోర్టువారు ఉత్తరువు చేశారు. వీరిని ఏజిల్లా జైలులో వుంచాలో వారు తెలియక పోవడం వల్ల అజిల్లామేజిస్ట్రేటుకు వ్రాయవలసివచ్చినదని కనుక ఈ ఉత్తరాన్ని కాశ్మీరు ప్రభుత్వానికి వ్రాస్తున్నాను

మే 14 వ వ్రాసిన ఈ ఉత్తరానికి యింకా జవాబురాలేదు దర్యాప్తు మే 20 కి వాయిదా పడింది

కాశ్మీరుకు ఖండిత నెహ్రూ యాత్ర

ఘనమైన స్వాగతానికి ఏర్పాట్లు

శ్రీనగర్, మే 18: విశ్రాంతిపుచ్చుకోడానికి ప్రధాని పండిత నెహ్రూ వచ్చేశనివారం యిక్కడికి వస్తున్నారు. ఆదివారం ఆయనను వారలలో తీసుకువచ్చిన ఊరేగిస్తారు అది వారం వాడు దాల్ సరోవరం ఆయనకు విహారంగమైన పశ్చాత్కారానికి యేర్పాట్లు జరిగాయి. హోంశాఖ మంత్రి డా॥ కైలాసనాథ కట్జూతో సహా పండిత నెహ్రూ వస్తారు పోను వారం రోజుల్లో ఢిల్లీకి తిరిగి వెళ్ళుతారు.

ప్రకాశం పంతులుగారు

మదరాసు, మే 19 టంగుటూరి ప్రకాశంపంతులుగారు ఇవాళ ఒంగోలునుంచి మదరాసుకు వచ్చారు

పాఠకుల అభిప్రాయాలు

మనరాజధాని

మద్రాసు అసెంబ్లీ ఆంధ్ర సభ్యులు జూన్ 1 వ తేదీ సమావేశమై ఆంధ్రరాష్ట్ర రాజధాని ఎక్కడ వుండాలో నిర్ణయిస్తారు ఇదివరకే అనేకమంది అనేక సూచనలు చేశారు జూన్ 1 వ తేదీ నిమిషిస్తున్నకొద్దీ ఈ విషయమై పాఠకులు చాలామంది తమ అభిప్రాయాలను తెలుపుతూ నిత్యం లేఖలు వ్రాస్తున్నారు 'రాజధాని' చాలా ముఖ్యమైనది గనుక ఈ విషయమై వస్తున్న లేఖలను అవకాశం వున్నంతవరకూ ప్రకటించదలచితిమి లేఖలను వీలైనంతవరకు క్లుప్తంగానూ, విషయానికి మాత్రమే పరిమితంచేసి వ్రాయవలసిందిగా పాఠకులను కోరుతున్నాము —సంపాదకుడు

విజయవాడే రాజధాని కావాలని ఆంధ్రప్రజల అభిమతం

ఆర్యా, గతిలేని విస్మరించి ఇక మీదటైనను రాజధాని, హైకోర్టుల విషయంలో మనమందరం సమైక్యంగా వ్యవహరించడం అవసరం రాజధాని విషయంలో ఒకప్రాంతంయొక్క కోరికమేరకే ఆలోచన యాపడాంధ్ర రాష్ట్రమునుయొక్క పురోభివృద్ధిని గమనించడం చాలా ముఖ్యమైన విషయం విశాఖపట్టణమును రాజధానిగా కోయాలని కొందరంటున్నారు. అనంతపురంలో రాజధాని పెట్టాలనుకోడం ఎంత న్యాయంగా వుంటుందో విశాఖపట్టణంలో ఆంధ్రరాజధాని పెట్టడంకూడా అంతే న్యాయంగా వుంటుంది

ఎన్నిపథాల పరిశీలించినా విజయవాడ ఆంధ్రరాజధానికి మిక్కిలి తగినది మనకుగల పట్టణములన్నింటిలో మిక్కిలి అభివృద్ధిచెందినది విజయవాడ. ఆంధ్రదేశానికి కేంద్రంలో విజయవాడవున్నది. నీళ్లపారకర్యమునకు కొరతలేదు పరిసరప్రదేశములు సారవంతమైనవి కావున రాజధాని తమకు కావలసిన వస్తువులు పుష్కలంగా పరభరా కాగలవు

ఇక హైకోర్టు పెట్టాలన్నదానికి అనంతపురము చాలా అనుకూలమైనది. రాయలసీమలో ఈ పట్టణం చాలా తమకూలమైనది. నీటిసౌకర్యమునకేమి, ఆరోగ్యమునకేమి ఈ పట్టణము మిగతా ఏ పట్టణానికీ తీసిపోదు ఈ విషయంలో పప్పూరి రామారావుగారి అభిప్రాయము (17 వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రకటించబడినది) సహేతుకమైనది. త్వరలో జరుగనున్న ఆంధ్ర శాసనసభ్యుల సమావేశంలో ఈ విధంగా తీర్మానించగలరని ఆశించుతున్నాను

టి కృష్ణమాచార్యులు, ధర్మవరం

* * *

ఆర్యా, ఆంధ్రరాష్ట్రం యేర్పడ్డగానే రాయలసీమ అభివృద్ధి ప్రణాళికలను అమలు జరుపవలెను. ఆంధ్రరాజధాని తిరుపతిలో యేర్పాటుచేసిన రాయలసీమ ప్రజలకు అందుబాటులో వుండగలదని కొందరంటున్నారు రాజధానిలోని ప్రజలకు కావలసిన నీళ్లు ఆహారపదార్థాలు తిరుపతిలో పుష్కలంగా లభించే అవకాశాలు కనిపించవు కనుక గుంటూరు విజయవాడల మధ్య ఆంధ్రరాజధాని, హైకోర్టులను యేర్పాటుచేసిన భావి పంతికికి ఎంతగానో మేలుచేకూరును. రాయలసీమ జోదరులు శ్రీబాగ్ ఒడంబడిక నైతిక విజయవాడను రాజధానిగా అంగీకరించినచో తిరతరాలవారు సుఖింతురు. ప్రజాబాహుళ్యం ఎక్కడ వినినా విజయవాడే ఆంధ్రరాజధాని అని వినిపించుతున్నది ఇట్లు గానిచో తక్షణమే హైదరాబాదు రాజధానిగా చేసినచో కడుంగడు శ్రేయస్కరము ప్రాంతీయ దురభిమానాలకు స్వస్తి చెప్పి వచ్చేనెల ఒకటవ తేదీన జరుగనున్న సమావేశంలో ఆంధ్రరాజధాని విజయవాడలో నెలకొల్పవలెనని నిర్ణయించగలరని ఆశించుతున్నాను

ఎ మాధవరావు, విజయవాడ

* * *

ఆర్యా, ఆంధ్ర శాసనసభ్యుల రాజధాని నిర్ణయం చరిత్రలో కంకాంతం వుండాలని ఆశిస్తున్నాము ఆంధ్రదేశమునకు పడిగడ్డయని, ఆంధ్రకు ముఖ్యపట్టణమని విఖ్యాతిగన్న "విజయవాడ" అన్నివిధముల రాజధానిగా నిర్ణయించడం పరిపాటైన మార్గమని మనవిచేస్తూ యున్నాను

అన్నవరపు వెంకటేశ్వరరావు

* * *

ఆర్యా, ఆంధ్ర రాజధానికి కావలసిన అన్నిహంగుల కలిగినపట్టణం విజయవాడ కొందరు ఓడరేవుగల పట్టణం కావాలంటూ యున్నారు కేవలులేని రాజధానిలు హైదరాబాదు వంటివి చాలాయున్నవి శ్రీబాగ్ ఒడంబడికను అనుసరించి హైకోర్టును రాయలసీమలో నెలకొల్పవచ్చును రాయలసీమ అభివృద్ధికి రాజధాని కాదు ముఖ్యం కావలసింది నీటిపారుదల విషయంకోసం ప్రాజెక్టుల సంపాదించవలసి యున్నది కావ రాజధాని విజయవాడలో హైకోర్టు రాయలసీమలో పెట్టి నిర్ణయించ వలసిందిగా ప్రార్థించుతూ యున్నారు

పెమగొండ వంకటనారాయణ, జగ్గయ్యపేట

* * *

ఆర్యా, విజయవాడ, పటణం ఆంధ్రదేశం నడిబొడ్డున వుండి విమాన కేంద్రము చాల పరిపాలంలో ఓడరేవు పుష్కలంగా నీటి సరఫరా విద్యుచ్ఛక్తి మొదలగు పోకర్యములువున్నది ఈ పట్టణమే అన్ని విధములా ఆంధ్ర రాష్ట్ర శాశ్వతరాజధానికి తగినది. రాయలసీమ సోదరులు హైకోర్టును తమ ప్రాంతంలో నెలకొల్పుకోవచ్చును ఆంధ్ర జాయకులు తాకాలు అలోచించి ఆంధ్రరాష్ట్ర శాశ్వతరాజధాని, గుంటూరు విజయవాడల మధ్య, హైకోర్టు రాయలసీమ ప్రాంతంలో నెలకొల్పుటకు కృషి చేయగలరని ఆశించుతున్నాను

ఏబూరు ఎస్ శాగీశ్వరరావు

* * *

గుంటూరులో తాత్కాలిక రాజధాని

ఆర్యా, మనమిప్పుడు శేల్పక లసిన పనుస్వ కేవలం తాత్కాలిక రాజధాని హైదరాబాద్ విధి తప్పక పడిక పుడుమనకు శాశ్వత రాజధాని హైదరాబాద్ కాకప్పుడు అందుకు మన మందరము అందోళన చేయకప్పుడు ఒక వేళ ఏ కారణముచేతనైనా హైదరాబాద్ రాకప్పుడు శాశ్వతరాజధాని అందరికీ అందుబాటులో నుండునట్లు గుంటూరు విజయవాడల మధ్య ఏర్పాటు చేసికొనవచ్చును అది శాశ్వత రాజధాని పరుస్వగనుక మనకిష్టప్పుడు అప్రస్తుతమే

ఇక తాత్కాలిక రాజధాని విషయం మదరాసు మినహా తెలుగు మాట్లాడే ప్రాంతములలో ఆంధ్ర రాష్ట్రము యేర్పాటు కావలసిన కేంద్రమును కోరవలెనని ప్రార్థన

కొణకంచి: కొణకంచి విశ్వేశ్వరరావు

'తిరుపతిలో ఆంధ్ర రాజధాని'

పాణ్యం సభలో మంత్రి శంకరరెడ్డిగారి సూచన

పాణ్యం, మే 17 మంత్రి శంకరరెడ్డిగారు ఈ వేళ మద్రాసు నుంచి రైలులో ఇక్కడికి వచ్చారు రైలు దిగగానే మద్రాసు శాసన సభ్యులు మల్లు సుబ్బారెడ్డి, పంచాయతీ బోర్డు అధ్యక్షులు పి వి కృష్ణారావు ప్రభృతులు మంత్రికి స్వాగతి మిచ్చారు తదనంతరం మంత్రి శంకరరెడ్డిగారు పంచాయతీబోర్డు వారు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. భోజనానంతరం బహిరంగ సభజరిగింది సభకు శ్రీ వెంకటరెడ్డిగారు అధ్యక్షత వహించారు పంచాయతీబోర్డువారు స్థానిక కాంగ్రెసు సంఘంవారు మంత్రికి స్వాగతి పత్రాలు సమర్పించారు. ఇక్కడి ప్రజల అవసరాలు ఆ విజ్ఞప్తులలో వివరించారు. చెన్నా పెద్దహనుమంతరాయుడుగారు రైల్వే ప్రయాణీకుల తరఫున మంత్రిగారి విజ్ఞప్తి సమర్పించుతూ పాణ్యం రైలుస్టేషను అభివృద్ధికి చేయవలసిన పనులు సూచించారు.

జిల్లా కృషికార్ పార్టీ కార్యదర్శి ఎమ్ వెంకటయ్యగారు మంత్రిగారి విజ్ఞప్తి సమర్పించుతు రాయలసీమలో రాజధాని నెలకొల్పాలనీ, ప్రస్తుతం తిరుపతిలో ఆంధ్రరాజధానికి కావలసిన భవనములున్నవనీ వివరించారు ప్రాథమికోపాధ్యాయుల పద్ధ వృత్తి పన్నులనూలు చేసే పద్ధతి రద్దు చేయవలెనని అధ్యర్థించుకూడా ఉపాధ్యాయ సమితి వారు మంత్రి శంకరరెడ్డి గారి విజ్ఞప్తి సమర్పించారు.

మంత్రి శంకరరెడ్డిగారు విజ్ఞులకు సమాధానం చెబుతూ వాటిలోని కోరికలను పాధ్యమైనంతి వరకు నెరవేర్చగలవన్నారు. ఆంధ్రరాజధానిని తిరుపతిలో నెలకొల్పడం ద్వారా రాయలసీమ ఆర్థికంగా కూసుపడగలదని, మరొక్కడ నెలకొల్పినా రాయలసీమకు తీరని నష్టమనీ, తాను రాయలసీమ శాసన సభ్యులతో ఆ విధంగా మాట్లాడగలవని కూడా మంత్రి శంకరరెడ్డిగారన్నారు వెంకటరెడ్డిగారి అధ్యక్షోపన్యాసంతో సభ ముగిసింది వాలుసుగంటలకు జయలు దేరి పోర్వకల్లు వస్తారు, పోతారు.

రాయలసీమ ప్రతినిధుల సమావేశం

శ్రీ కె వెంకటపెట్టిగారి విజ్ఞప్తి

కర్నూలు, మే 18 మద్రాసు రాష్ట్ర శాసనసభ్యుడు కె వెంకటపెట్టిగారు ఇలాప్రకటిస్తున్నారు

"శ్రీబాగ్ ఒడంబడిక ననుసరించి ఆంధ్రరాజధానిని రాయలసీమలో నెలకొల్పే విషయంగురించి, న్యాయమూర్తి వాంఛూ సూచనలననుసరించి రాయలసీమ ఆర్థిక, విద్యా, రాజకీయాదిరంగాలలో అభివృద్ధికి కావలసిన హామీలను "ఆంధ్రరాష్ట్ర బిల్లులో చేర్చి ఇచ్చే ఏర్పాటు చేయించుకొనడానికి అనుసరించదగు కార్యక్రమం నిర్ణయించేనిమిత్తము ఈ నెల 27 వ తేదీన మద్రాసులో రాయలసీమ ప్రతినిధుల సమావేశం జరుగగలదు

"రాయలసీమకు చెందిన పార్లమెంటుసభ్యులు, శాసనసభ్యులు, జిల్లాబోర్డుసభ్యులు, పంచాయతీసభ్యులు పురపాలకసంఘాల అధ్యక్షులు సభ్యులు, ఇతర రాజకీయాది పార్టీల కార్యవర్గసభ్యులు మొదలయిన వారందరు ఈ సమావేశమునకు హాజరై దీనిని జయప్రదం చేయవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను. అందరికీ విడివిడిగా ఆహ్వానాలు పంపించవలెనని ఉద్దేశం అయితే వ్యవధి చాలా తక్కువవున్నందున వ్యక్తిగతంగా అందరికీ పత్రాలంపి ఆహ్వానముపంపించటం సాధ్యం కాకపోవచ్చు"

"సమావేశం పరిగ్గా ఎప్పుడు యిక్కడజరిగేది త్వరలో ప్రకటించబడగలదు ఈ సమావేశానికి హాజరై, దానిని జయప్రదం చేయవలెనని విజ్ఞప్తిచేస్తున్నాను"

ముఖ్య మంత్రి

మదరాసు, మే 19: ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారిగారు ఇవ్వాళ ఉదయం దక్షిణాది జిల్లాల పర్యటనకుండి రాజధానికి తిరిగివచ్చారు.

సంపాదకునకు లేఖలు

సంగీత డిప్లమా పరీక్షాఫలితాలు

ఆర్యా, 1953 సం॥ రం మార్చి నెలలో జరిగిన ఆంధ్ర యూనివర్సిటీ వారి సంగీత డిప్లమా పరీక్షాఫలితాలు పత్రికలలో మే 6 వ తేదీన ప్రకటించబడినవి గుంటూరు, విజయనగరం పరీక్షా కేంద్రములు రెంటిలోనూ పరీక్షకుహాజరైన 24 గురికి 8 గురుమాత్రం ఉత్తీర్ణులై తక్కిన 16 మంది పరీక్షలు తప్పినట్లుగా ఉన్నది. యీ పరీక్ష ఫలితాలు మాడ్గా శిష్యవిద్యార్థులకు, కొందరుపాధ్యాయులకు చాలా విరుత్సాహము కల్గినది. యీ సంవత్సరం (1953 మార్చి) 2 వ ధియరీ (సంగీతశాస్త్రం) పేపరు యొక్క సమూలా పూర్తిగా మార్చివేయుటయు, మరియు కఠినముగా, ద్వంద్వార్థము గోచరించునట్లుగా, ప్రస్తుతము వాడుకలోగల (ఇంగ్లీషు, తెలుగు) సంగీతగ్రంథములలో లేని విషయములు గల ప్రశ్నలు యివ్వటజరిగినది చిన్న ప్రశ్నలుతక ఒక ప్రశ్నగా యివ్వాలి

ఈ వాహారణముగా 2 వధియరీ పేపరులో పాల్గత ప్రశ్నలో "కర్నాటక సంగీత చరిత్రలో తులజాజియొక్క సంగీత పారామృతమునకుగల ప్రాధాన్యమును వివరింపుడు" అని యున్నది వాడుకలోగల సంగీత పుస్తకములలో (ఇంగ్లీషు, తెలుగు) తులజాజి సంగీత పారామృతిమును రచియించిరని మాత్రమున్నది మరి ఏవివరములులేవు ఈ ప్రశ్నకు 10 మార్కులున్నవి తులాగా 2, 6 ప్రశ్నలు కూడా పుస్తకములలో లేని విషయములుగానూ, ద్వంద్వార్థముగానూ ఉన్నవి

యీ సంవత్సరం సంగీతడిప్లమాపరీక్షకు వచ్చిన 24 గురికి 16 గురు పరీక్షతప్పుటకు ముఖ్యకారణము యీరెండవ ధియరీ పేపరని చాలమంది విద్యార్థుల అభిప్రాయం నా అభిప్రాయం గూడా అదే అయి ఉన్నది 1954 సం॥ పరీక్షకు సిలబస్ పూర్తిగా మారిపోయినది. గనుకను ఒకటవ ధియరీ పేపర్లోగూడా 2, 3 చిన్న ప్రశ్నలు స్పష్టముగా లేక ద్వంద్వార్థముగా నుండుటచేతను 3 వ ధియరీ పేపరు పూర్తిగా కష్టముగానుండి, కొందలు మారుటచేతను, ఆంధ్రా యూనివర్సిటీ వారు డియరీలోనూ, ప్రాక్టికల్ లోనూ 100 కి 15 మార్కులంటలిపి అట్టు కలపగా ఉత్తీర్ణులై కాల్లకు పడ్డిమెంటు కాలిగా ప్రకటించి విద్యార్థులకు ఉత్సాహము కల్గించి, సంగీత పురోభివృద్ధికి దోహదమీయి ప్రార్థన.

* * *

కర్నాటకసంగీతం అభివృద్ధి

ఆర్యా, కర్నాటక సంగీతమును కడియోద్వారా అభివృద్ధి చేయవలెనన్న పుత్రేచ్ఛతో మంత్రి శ్రీశేషగిర్ ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని యేర్పరిచారు. విజయవాడ రేడియో స్టేషనుకువచ్చి 100 మంది గాయకులను పరీక్షించారు ముగ్గురు పరీక్షాధికారులకు యిద్దరే వచ్చారు ఒక్కొక్కనిచేత 10 నిముషాలు పాడించారు. చాలామందిని మినహాయించి తరగతులు నిర్ణయించారు పరీక్షావిధానము బాగుండలేదు ఈ మార్గము వచ్చినప్పుడు తగు శ్రద్ధ వహించగలరని ఆశిస్తున్నాను

సంగీత పురోభివృద్ధి

* * *

హైదరాబాదులోనే తాత్కాలిక రాజధాని

ఆర్యా, మూతన ఆంధ్రరాజధాని విషయమై పలువురు పలు విధముల ప్రాంతీయాభిమానములచే అభిప్రాయములను కొనసంగుచున్నారు, కాని భవిష్య

'తెలంగాణా సహకారం చేర్చి హైదరాబాద్ నగరాన్ని ఆంధ్రరాజధాని చేయాలి'

నవ్యాంధ్రకు గట్టిపునాదులఏర్పాటుకు మార్గం: సికింద్రాబాద్ కార్పొరేషన్ తీర్మానం

హైదరాబాదు, మే 19 తెలంగాణా 8 జిల్లాల మూడుతన ఆంధ్రరాష్ట్రంలో చేర్చి, హైదరాబాదు నగరాన్ని రాజధానిగా చేయవలెనని, అవ్వడే నూతన ఆంధ్రరాష్ట్రం గట్టి పునాదులపై నిలువబడడానికి ఆస్కారముంటుందనీ సికింద్రాబాదుమునిసిపల్ కార్పొరేషన్ వారు నేడొక తీర్మానం చేశారు మేయరు గురుమూర్తిగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు

భాషారాష్ట్రాల విషయమై భారత ప్రభుత్వంవారి అభిప్రాయాలమీద వారు గట్టిగా అసంతృప్తి తెలిపారు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణను సరియిన పరిశీలనకు ఉన్న కాలకారణాన్ని నియమించే కూడుపనుగూడ వారు ఊర్జం వెల్లడించారు.

నవాబ్ జహీర్ యార్జంగ్ దంపతులు

20 వేల జరిమానా: బొంబాయి మేజస్ట్రేటు తీర్పు

బొంబాయి, మే 19 ఇండియా రిజర్వుబాంకువారి అనుమతి లేకుండా 5 లక్షల రూపాయల నగలను బొంబాయి రాష్ట్రంనుంచి బయటికి చేరవేయ ప్రయత్నించినందుకై ప్రధాన రాజధాని మేజస్ట్రేటు ఖంబట్టా గారు నేడు హైదరాబాదు వాస్తవ్యులైన నవాబు జహీర్ యార్జంగ్‌కున్ను, ఆయన నతీ మణికిన్ని చెరి రూ 10,000 జరిమానా విధించారు జుల్మానా కట్టకుంటే 6 నెలల సాధారణశిక్ష అనుభవించాలన్నారు

నగరంలో నేటి ఎండవేడిమి

మదరాసు, మే 19:

అత్యధికోష్ణం	101 2
అల్పోష్ణం	88 2

విజయవాడ మార్కెటు ధరలు

(19—5—1953 తేదీ మధ్యాహ్నం 1 గంటకు)

బంగారం: మేలిమి: పాట్లా

	తు 1 8	87 8 0
,,	మూసా ,,	86-12-0
,,	వదరసు ,,	58-4 0
,,	వెండి తు 100 8	162 8-0
,,	,, తు 1 8	1 10-8
కాస్యం	వెం 24 పౌ 166 బస్తా	31-0-0
,,	తె 12 ,,	28 4 0
,,	అక్కుల్లు ,,	28 0 0
,,	కుసుమ ,,	27-12 0
,,	కొబ్బరిమణి ,,	27-12 0
,,	పన్నాలు ,,	29-8-0
కిరాణా	వెం 24 పౌ 246 బస్తా	69 12 0
,,	తె 12 ,,	62 8-0
,,	అక్కుల్లు ,,	62 0 0
,,	కుసుమ ,,	62 0-0
,,	కొబ్బరిమణి ,,	62 8-0
,,	పన్నాలు ,,	65 0 0
ఆనపగింజలు	మినుములు 240 పౌ	61-8 0
,,	కందులు ,,	46-0 0
,,	నల్లపెసలుమాగాణి ,,	52-0 0
,,	,, మెట్ట ,,	నడ్డులేదు
,,	ఎర్రపెసలుమాగాణి ,,	61-0 0
,,	మెట్ట ,,	88 8 0
శనగలు (నైజాం)	పౌ 225	58-0-0
,, (సంతాలు)	,, 205	52 0-0
తులసలు	,, 248	45 0 0
ఆముదాలు	,, 165	44 0 0
ధనియాలు	,, 90	32-0-0
మిర్చి	తుణుగు 18 నుండి	20-0-0
పంచదార	పౌ 266	87-0 0
బెల్లం	మణుగు 6 నుండి	7 0 0
పసుపు	వుట్టి 170-0 0 నుంచి	180 0 0
వెల్లిపర్ల	గోతాలు 100 8	91 8 0
వెరుశనగపప్పు	పౌ 177	81 8 0
,,	మానె మణుగు	22 8 0
,,	బస్తా పౌ 160	17-4 0
,,	కుడ్డిపండి ,, 160	18 8 0
కొబ్బరికాయలు	1000కి	182-0 0
పొగాకుఫైటి	,	180 0-0
కొబ్బరిమూకె	పౌ 87 తక్కా	32-12-0

హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు సమావేశం

హైదరాబాదు, మే 19. హైదరాబాద భవిష్యత్తు ముఖ్యమైన విషయాలనుగురించి చర్చించుటకై జూన్ నెల 2 వ తేదీనాటికి పెట్టుకొనియుండిన హైదరాబాదు ప్రదేశకాంగ్రెసు పనూ కేం 2 వ తేదీనాడు కాక 7 వ తేదీ నాడు జరుగుతుంది (స్వ ని)

వ్యారం వెంకటస్వామి నాయుడుగారు

కలకత్తా ఆంధ్రుల సన్మానం

కలకత్తా, మే 18 సుప్రసిద్ధ ఫిలేలు వాయిద్యకులు శ్రీ వ్యారం వెంకటస్వామినాయుడుగారి గౌరవార్థం స్థానిక ఆంధ్రసంఘంవారు, హౌస్ యిండియన్ క్లబ్‌ల సంయుక్తంగా సన్మాన సభ జరిపారు.

సన్మానం టాలీగంజిలోని ఇంద్రలోక్ స్టూడియోలో జరిగింది. శ్రీ నాయుడు గారికి ఒక వెండి ఫలకం బహూకరించారు శ్రీ పారసంది రాజు మోహనరావుగారు శ్రీనాయుడుగారిని సభికులకు పరిచయం చేశారు. శ్రీ పి యస్ రంగస్వామిగారు ప్రసంగిస్తూ రాజకీయ భేదాలకు అవకాశంలేని సంగీత రంగంలో విద్వాంసులను సన్మానించడం అందరి విధి అయివున్నదని అన్నారు.

సభకు శ్రీ నాయుడుగారి ఫిలేలు కచేరీ జరిగింది. తనకు జరిగిన సన్మానానికి నాయుడుగారు కృతజ్ఞత తెలుపుతూ స్థానిక దక్షిణ భారతీయులందరు ఐక్యమై యీసభ యేర్పాటు చేయడం పంతోషకరమని అన్నారు.

చిత్తూరులో నీటిఎద్దడి నివారణ

పురపాలకసంఘ తాత్కాలిక సన్నాహాలు

చిత్తూరు, మే 18 ఈపట్టణంలో మంచినీటి పరఫరా అభివృద్ధికి ప్రస్తుతము అమలు జరుగుతున్న స్కీము పూర్తిఅగుటకు మరికొంతకాలం పడుతుంది గనుక, యీలోపుగా తాత్కాలికంగా పట్టణంలోని ముఖ్యప్రాంతాలలో మంచినీటి సౌకర్యం, కలిగించడానికి పురపాలకసంఘంవారు తీర్మానించారు మంచినీటి పరఫరా స్కీము నిమిత్తం ఇక్కడికి తేబడిన గొట్టాలను ఉపయోగించుకొని, పి టి వ్యారా ముఖ్యవీధుల్లో 20 వేల రూపాయలతో కుళాయిలు నిర్మించి, మంచి నీరు పరఫరా చేయాలని ఉద్దేశ్యం పురపాలకసంఘం వారు 16 వ తేదీన చైర్మన్ శ్రీమతి ఆర్ రత్నాబాయిగారి అధ్యక్షతన సమావేశమై, చీఫ్ ఇంజనీరును, కాంటరీఇంజనీరును అనుమతి కోరుతూ తీర్మానంచేశారు. స్వ ని

పొట్టి శ్రీరాములు స్మారక మందిరం

రాజమండ్రి, మే 18: పొట్టి శ్రీరాములు స్థేడియం ప్రక్కన వున్న ఖాళీ స్థలంలో శ్రీ పొట్టి శ్రీరాములు స్మారక మందిరం నిర్మించుటకు రు. 1116/-లు విరాళంగా యివ్వగలమని శెట్టి బలిజ సంఘమువారు చెందిన కుటుంబ ప్రముఖులు ప్రజా సోషలిస్టుపార్టీ కార్యకర్తలకు హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది (స్వ ని)

పచ్చి ఎన్నికలనాటికి భాషారాష్ట్రాలనిర్ధారణ

కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానంపట్ల స్వామి రామానందతీర్థ సంతృప్తి

హైదరాబాదు, మే 18 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణమనురించి కాంగ్రెసు కార్యవర్గంవారు గావించిన తీర్మానం తమకు తృప్తికరంగా ఉన్నట్టు ఆ సమావేశం ముగించుకొని నేడే ఢిల్లీనుంచి విమానంలో తిరిగివచ్చిన హైదరాబాదు ప్రదేశకాంగ్రెసు అధ్యక్షులు స్వామి రామానందతీర్థగారు ఇక్కడ ఒక గోష్ఠిలో చెప్పారు

జారిక్కడ వచ్చిన విమానం జాగ పూరు దాటి 100 మైళ్లు వచ్చినమీద్మట అకస్మాత్తుగా ఇంజను చెడిపోవటం మూలాన మళ్లీ వాగపూరుకుతిరిగిపోవలసి వచ్చింది. అక్కడ ఇంజను పరిచేసుకొని మళ్లీ బయల్దేరేటప్పటికి రెండుగంటలు ఆలస్యమయింది. అదే విమానంలో నే స్వామీజీతోపాటు మైసూరు ముఖ్యమంత్రి హనుమంతయ్యగారూ, కాంగ్రెసు కార్యవర్గసభ్యులు శ్రీ మతి కుట్టిమాలుఅమ్మగారూ కూడ ఉన్నారట సమయస్ఫూర్తితో వైమానికుడు సకాలంలో జాగ్రత్తపడడంవల్ల తప్పిపోయిందిగాని లేకుంటే చాలా పెద్ద ప్రమాదమే జరిగివుండేదని స్వామీజీ చెప్పారు.

ప్రదేశకాంగ్రెసు సమావేశం జూన్ 2 వ తేదీనాడు జరుగుతుందనీ, హైదరాబాదు భవిష్యత్ విషయం అందులో చర్చింపబడుతుందనీ, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులలో ఒకరైన యస్ యన్ అగర్వాల్ గారు ఆ సమావేశానికి హాజరవుతారనీ ఆయన చెప్పారు

భాషాధారకంగా రాష్ట్రాలను పునర్విభజనం చేసే విషయం పరిపక్వమైన పరిశీలింపదగినదేగాని చిల్లర వ్యవహారంగా పరిశీలింప తలపెట్టరాదనీ, ఇప్పటికన్న ఉన్నతాధికార సంఘాన్ని నియమించి నిర్ణయించడం సముచితంగా ఉందనీ, ఈ సర్దుబాటు త్వరలో జరిగి తమ సిఫార్సులను చేయగలరనీ, ఏమైనా వచ్చే ఎన్నికలనాటికి పరిస్థితి అంతా నిశ్చయంగా తెలిసిపోతుందనీ స్వామి రామానంద తీర్థగారు చెప్పారు.

నీలైనంత త్వరలోనే అనుకొన్న లక్ష్యాన్ని ఎకరాల గరిష్ఠ ప్రమాణమూ అందుకోవడానికి గాను సంస్థానంలో భూదానోద్యమం ప్రచారానికి, అయిదంతలో ఎక్కువ కౌలం చెల్లించిన వారి తాను ఆచార్య భావేను హామీ యిచ్చినట్లూ, రేపు 21-వ తేదీనుంచి 31-వ తేదీదాకా మరాట్వాడాలో కొన్ని ప్రాంతాలు పర్యటింప తలపెట్టినట్లూ కూడ ఆయన తెలియజేశారు (స్వ ని)

గుంటూరు ఫైలట్ స్కీము

మంత్రి శంకరరెడ్డిగారిచే నేడే ప్రారంభోత్సవం

(స్వకీయ విశేషం)

గుంటూరు, మే 19 గుంటూరు పురపాలక సంఘ ఆవరణ సమావేశం ఆటుమీన్న పాయంకాలం పురపాలక సంఘ భవనంలో శ్రీ చేబ్రోలు హనుమయ్యగారి అధ్యక్షతన క్రింద జరిగినది. ఇప్పుడు ఆ మధ్యలో కొన్ని వున్నగుంటూరు నీటి ఫైలట్ స్కీముకు (శ్రీ ఎ వి శెట్టి ఫైలట్ గుంటూరు నీటి పరఫరా స్కీము) అని నామకరణం చేయుటకు నిర్ణయించారు మద్రాసు ప్రభుత్వ స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి గౌ॥ శ్రీ నాయకంటి శంకర రెడ్డిగారు 20 వ తారీఖున యీ పట్టణమునకు విచ్చేయు సందర్భంలో ఏ వి శెట్టి ఫైలట్ గుంటూరు నీటిపథకపు స్కీముకు శ్రీ శంకరరెడ్డిగారిచే ప్రారంభోత్సవము చేయించుటకు తీర్మానించారు.

పాతగుంటూరులో గుంటూరుపట్టణ మాజీ పురపాలకసంఘ అధ్యక్షులైన శ్రీ॥ పొత్తూరి లక్ష్మయ్యపంతులు పొద్దుకు శ్రీ శంకరరెడ్డిగారు ప్రారంభోత్సవచేయు సందర్భముకు గుంటూరు పురపాలకసంఘ మాజీ అధ్యక్షులైన శ్రీ పూసల సుబ్బయ్యగారికి పురపాలక సంఘము తరఫున సమ్మానపత్రమును సమర్పించుటకు తీర్మానించారు

జపాన్ పద్ధతిలో వరిసాగు

సింహళప్రభుత్వ ప్రోత్సాహం

కొలంబో, మే 19 సింహళంలో కాపురముండి స్థానిక వ్యవసాయదారుకు జపానీస్ పద్ధతిపై వరిసాగు చేసే పద్ధతిని నేర్పుటకుగాను 6 జపానీస్ కుటుంబాలను పంపాలని త్వరలో సింహళము జపాన్ను కోరుతుంది

ఈ ఆరు కుటుంబాలకు వరి పండించడానికి అన్ని సౌకర్యాలూ కలిపించాలనీ ప్రభుత్వ క్షేత్రాలపద్ద నివాససౌకర్యాలు కల్పిస్తారు. తరువాత ఈ క్షేత్రాలను ఆదర్శరూపాయమైన క్షేత్రాలుగా చేస్తారు.

ఇటీవల జరిగిన కేలిఫోర్నియా అగ్ని ప్రమాదంలో మరికొన్ని దృశ్యాలు



కప్పులు కాలిపోగా మిగిలిన ఇండ్లగోడలు

8000 ఎకరాలలోని గడ్డి బూడిద అయిపోయింది అగ్గిలో కాలిపోయి బుగ్గిగా పోగుబడ్డ, గడ్డల ఎత్తున ఉంటే గడ్డివాములు.



పాదాపు 30 వేల బస్తాల ధాన్యం కాలిపోయింది నిప్పంటుకొని కాలిపోయిన ధాన్యపుకొట్టులో మిగిలిన ధాన్యం బయటికి తీస్తున్న కొటక జనం

తక్షణమే హైకోర్టు విభజన: సంజీవరెడ్డిగారి ప్రకటన

(ఆంధ్రపత్రిక విశేషం)

న్యూఢిల్లీ, మే 19: "ఆంధ్ర కాపవత్యులు జూన్ 1 వ సమావేశమై ఆంధ్ర రాజధాని స్థల నిర్ణయాన్ని చేయడమేగాక, మద్రాసునుంచి నూతన ఆంధ్రరాష్ట్రం హైకోర్టును తక్షణమే నూర్చడం అవసరమని అభ్యర్థిస్తూ ప్రత్యేక తీర్మానాన్ని కూడా చేస్తారు" అని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు తెలియజేశారు కాంగ్రెస్ పక్షులకూ, అసోసియేట్ పక్షులకూ మధ్య పరస్పర సహకారం, సంఘర్షణ ఏకీభావం ఏర్పడివున్నదనీ, ప్రజాసోషలిస్టుపార్టీ పక్షులు కూడా కాంగ్రెస్‌లో చేరి విషయమై ఎట్టి విలంబనంగాని, అవసరమైన జాప్యంగాని వుండదనీ శ్రీ రెడ్డిగారు హామీ ఇచ్చారు సంజీవ రెడ్డిగారు నిన్న గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడకు ప్రయాణమై వెళ్లారు

తెనాలిచెరుకుపల్లి బస్సుకు ప్రమాదం

మండూరుప్రాంతంలో కాల్వలో బోల్తా

తెనుకుపల్లి, మే 18 16 వ తేదీన ఉదయం ఇక్కడినుంచి, తెనాలి వెడుతున్న ప్రయాణీకులబస్సు ఒకటి, కుందూరుప్రాంతంలో ఒక కాల్వలో బోల్తాపడింది 34 మందికి దెబ్బలుతగిలినవి ఆ బస్సులోని గోవాడ గ్రామస్థులకి, ఆకిపల్లి గ్రామస్థులకి తలమీద బలమైన దెబ్బలు తగులుటవలన ఆ బస్సు వారు వారిద్దరిని తెనాలి ఆస్పత్రిలో చేర్చారు. ఈ సందర్భంలో ఆ బస్సు డ్రైవరును అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. (స్వ ని)

భూదాన యజ్ఞము

గాంధిమహాత్ముని మనమడు కనూగాంధి పర్యటన

రాజకోట, మే 19 కొంతమంది భూదానోద్యమ ప్రచారకులతో ఇక్కడికి 20 మైళ్లు దూరమువున్న కోట్ డామహోలులో పాదచారియై పర్యటిస్తున్న గాంధిమహాత్ముని మనమడు శ్రీ కనూగాంధి 265 ఖీగాలు భూమి సంపాయించాడని యిక్కడికి వార్త వచ్చింది ఇంగా 200 ఖీగాలు ఇస్తామని వాగ్దానాలు చేశారు

మే 9-వ తేదీ సంచారం ప్రారంభించి ఆరుజిల్లాలలో 95 మైళ్లు పర్యటించారు

గిండీ రాజభవన సమీపంలో శవం

మదరాసు, మే 19 గిండి రాజభవన సమీపగల రిజర్వుఅడవిలో చేలాచేరి గేటువద్ద యీరాత్రి ఉదయం 34 ఏండ్ల మనిషికళేబరం పడియుండడం కావలవారు చూచి పోలీసులకు సమాచారం తెలిపారు ఈ కళేబరం ఎవరిదో తెలియలేదు కుడిచేయి నేదించి వేయబడియుండినది తొడలు మొదలైన మృదువైన భాగాలు నక్కలవంటి జంతువులు తినివేసినట్లు కన్పించినది కళేబరం కుళ్ళిపోయినస్థితిలో దుర్వాసన వేస్తూ ఉండినందున కావలవారికి సందేహంకలిగి అరడు చెదరగా యీ కళేబరాన్ని కనుగొనట పోలీసులకూ తెలియజేశారు పోలీసులు మధ్యాహ్నం [illegible]

వైజీరియాలో తీవ్ర సంఘర్షణ

మొత్తం 32 మంది మరణం

లాగోస్, మే 18 ఉత్తర నైజీరియాలో కానోనగరంలో పోలీసులకు, ప్రజలకు మధ్యజరిగిన సంఘర్షణకు ఫలితంగా ముగ్గురు పోలీసులతో సహా 32 మంది చనిపోయారు 148 మంది గాయపడ్డారు ప్రభుత్వం ఈ పరిస్థితిని చూచి, ఉత్తర నైజీరియా అంతటా అవాంతర స్థితి ఏర్పడినట్లు ప్రకటించింది.

ప్రస్తుతం ఈ సంఘర్షణ ఒక్క కానోనగరానికి మాత్రం పరిమితమైవుంది అయినా పరిస్థితి అదుపులోకి వచ్చే సూచనలు కన్పించని కారణం చేత ప్రభుత్వం ఉత్తర నైజీరియాలోని అన్ని పట్టణాల్లోను పోలీసు బందోబస్తును ఎక్కువ చేసింది సైన్యాలను తెచ్చి ఎట్టి పరిస్థితినైనా అదుపు చేయడానికి సిద్ధంగా సన్నద్ధం అయి వుంది.

నైజీరియాలో విదేశీయ రాజకీయ పక్షాలకు, అభ్యుదయ రాజకీయ పక్షాలకు వచ్చిన తిరుగుబాటు కారణంగా ఈ అల్లరులు ప్రారంభమైనాయి ఉత్తర నైజీరియా పీపుల్స్ కాంగ్రెస్ తెలుపువారు, నైజీరియా పక్షపాత గ్రూపువారి పథకాలను పాడుచేద్దామని చేసిన ప్రయత్నంయొక్క ఫలితంగా ఇది అంతా కొనసాగించింది ఈ పైన చెప్పిన కాంగ్రెస్ వారికి, ఈ ఎక్షన్ గ్రూపువారికి తగాదా పెద్ద విషయాలలో కూడా కాదు కాంగ్రెస్‌వారు 1950 లోపల స్వయంపాలనం కావాలంటే ఎక్షన్ గ్రూపు వారు స్వాయత్తపాలనం కావాలంటారు ఈ ఎక్షన్ గ్రూపువాదాన్ని బలపరిచే పక్షాలు నైజీరియా జాతీయసంఘం కామరూన్స్ పక్షం ప్రోగ్రెసివ్ యూనియన్ [illegible]

సూయజ్ సమస్యపై సుదీర్ఘ సమరం

ఈజిప్టు విప్లవ మండలి సభ్యుని తీవ్ర హెచ్చరిక

కైరో, మే 18 బ్రిటిష్ సేనలు సూయజ్ కాలవ ప్రాంతంనుంచి కదలకపోయేట్లయితే 'సుదీర్ఘమైన తీవ్రపోరాటం' జరుగుతుందని ఈజిప్టు విప్లవ మండలి సభ్యుడు మేజర్ పలీమ్ అన్నారు

సూయజ్ సమస్య గురించి బ్రిటిష్ వారితో జరిగే సంప్రతింపులలో పాల్గొనే వారిలో పలీమ్ ఒకరు ఈజిప్టు ప్రాంతంనుంచి వెంటనే తేదీ కరకుగా వెడలి పోవటానికి బ్రిటన్ అంగీకరించకపోతే ఇక వారితో సంప్రతింపులు జరగవని కూడా ఆయన అన్నారు

బ్రిటన్ ప్రస్తుత ధోరణికి అవలంబించే టట్లయితే ఏర్పడే పరిస్థితులు ఎదుర్కోవడానికి ఈజిప్టు 6 మూడు లుగా సన్నాహాలు చేస్తోందనీ, ప్రజలు సుదీర్ఘమైన తీవ్ర యుద్ధానికి సన్నద్ధమవాలనీ కూడా ఆయన అన్నారు అల్పాధికారులు గొలిపే పనులే విజయానికి మార్గమనీ, ఇదివరకటి బాటకాలు ఇక పొగడనీ కూడా పలీమ్ అన్నాడు.

పలీమ్ ఈ అభిప్రాయాలను ఒక స్థానిక పత్రిక కిచ్చిన ఇంటర్ వ్యూలో వెల్లడించారు.

ఇదే సమయంలో ఈజిప్టు ప్రభుత్వం, కాలవ ప్రాంతంలో ఈజిప్షన్లపై జరిగిన దాడులను పురస్కరించుకొని బ్రిటన్‌కు మూడు అధిక్షేపణలు తెలిపినట్లు ప్రకటించింది ఇందులో ఆఖరుది విన్న ఇక్కడ బ్రిటిషు రాయబారికి అందచేశారట.

లెఫ్టినెంట్ కర్నల్ గమాల్ అబ్దుల్ నాసర్‌కి విప్లవమండలి ఉపాధ్యక్షుపదవి ఇచ్చినట్లు మండలి ఇవ్వాళ ప్రకటించింది

అరబ్బు సైన్యాధిపతుల సమావేశం

అరబ్బుదేశాల సైన్యాధిపతుల సమావేశం జూన్ 25-వ కైరోలో జరుగుతుంది అరబ్బు రాజ్యాలమధ్య సైనిక సహకారం, ఆదేశాల రక్షణ పథకాల సమన్వయము గురించి కీలక చర్చిస్తారట

అరబ్బులీగులోని ఈజిప్టు, జోర్డాన్, సిరియా, ఇరాక్, లెబనాన్, సౌదీ అరేబియా, యమెన్ దేశాల విదేశాంగ మంత్రులు మే 10 న సమావేశమయి చర్చించారట మూడేండ్ల క్రితం చేసుకొన్న సమష్టి రక్షణ ఒడంబడిక పునరుద్ధరింప బడినట్లు ప్రకటించి వున్నారు

ఇజ్రేల్-జోర్డాన్ పేచీలు

అమ్మాన్, మే 18 జెరూసలేం జిల్లాలో యూదు పరిహద్దుకు ఒక మైలులోగల టిట్‌సిరా గ్రామంపై యూదులు ముట్టడి జరిపారని జోర్డాన్ అధికారులు ఆరోపించారు

అరబ్బు రాజ్యాలన్నీ కలిసివచ్చినా ఏక తాము ఓడించగలరని ఇజ్రేల్ ఉపప్రధాని రిచ్మాండ్‌లో (పశ్చిమ సిరియా) విన్న అన్నాడు అరబ్బు ప్రపంచం శక్తి గురించి అమెరికా చెప్పేదంతా ఉత్త 'డాబు' అన్నాడు సూయజ్ కాలవ తగాదాపై బ్రిటన్ ఈజిప్టులు యుద్ధానికి దిగవిషయమై సంశయం వెల్లడించారు.

వియత్‌మిన్ సేనల ప్రయత్నాల వైఫల్యం

ఒక పట్టణంతిరిగి ఫ్రెంచివారి వశం

పారిస్, మే 18 టాంకిన్ డెల్టాను, హోచాయ్‌ని పరిరక్షించడానికిమార్షల్ డేలాట్రెడ్‌నిక్ రక్షణ వలయాన్ని ఛేదించడానికి వియత్‌మిన్‌లు గత వారంలో జరిపిన ప్రయత్నాలను ఫ్రెంచివారు విఫలం చేసినట్లు నేడు ఇచ్చటకు వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది

అంతేగాక మొన్న నీరుధ్య లాజాస్‌లో వియత్‌మిన్‌లు ఆక్రమించుకొన్న నేరిఖులంగ్ పట్టణాన్ని ఫ్రెంచివారు జనరల్ రావుల్ సలాన్ తిరిగి ఆక్రమించుకొన్నట్లు గూడా వార్తలు వస్తున్నాయి

టాంకిన్ డెల్టాలో ఫ్రెంచి సైనిక స్థావరం లెయ్‌నిని ఆక్రమించుకోడానికి వియత్‌మిన్‌లు జరిపిన విఫల ప్రయత్నంలో వారుబహుపటాలంపటాలన్ని నష్టపడినట్లు ఫ్రెంచివారు ప్రకటించారు.

కొత్తే లెయ్‌నిని ఫ్రెంచి వారు రక్షించడం కొంత ఉత్సాహజనకమైన కారణంగా పరిశీలకులు పేర్కొంటున్నారు వియట్‌మిన్ సేనాని తన సేనలను లావాస్‌నుంచి టాంకిన్ డెల్టా మీదకు మళ్లిస్తూ, అద్భుత ఫ్రెంచివారి బలాలు పరిశీలించడానికి, తమ్మీద దాడిచేశాడని, ఇప్పుడు అది విఫలంకావడంవల్ల ఫ్రెంచివారి పక్షాన అయినకు తెలిసివచ్చిందని ఈపరిశీలకులు అంటున్నారు

లావాస్ దండయాత్రను గూర్చి సమితి తాయ్‌లాండు ఫిర్యాదు?

లావాస్‌మీద వియట్‌మిన్‌ల దండయాత్ర జరగడాన్ని గూర్చి, అది అన్నయినప్పుడూ శాంతికి అంతరాయం [illegible]

ధంగకారి అయినట్లు తాయ్‌లాండు సమితికి ఫిర్యాదు చేస్తుందని రూఢిగా తెలుస్తున్నది

తాము ఈ విషయాన్ని సమితిలో కదపనున్నట్లు తామీ విదేశాంగశాఖవారు సమితి ప్రతినిధులకు అందరికీ తంతులు పంపుతున్నట్లు గూడా తెలుస్తున్నది.

ఇక తాయ్‌లాండు ఈ ప్రయత్నాన్ని పారిస్‌లో పత్రికా విలేఖరులు ప్రశ్నించి విదేశాంగ మంత్రి విదాన ప్రశ్నించగా, ఆయన ఎటి, వ్యాఖ్యానాన్నిగాని చేయ నిరాకరించారు

పాడిపేట గ్రామంలో చోరీ

తిరుపతి, మే 17 ఈ మధ్యకాలంలో పాడిపేట గ్రామంలో దొంగతనం జరిగినది సుమారు 8 వేల రూపాయల విలువగల నగలు కొంత రొక్కం పోయినట్లు తెలిసినది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ ని)

రాష్ట్రక్షామంపై ఢిల్లీలో చర్చలు

(1 వ పేజీ తరువాయి)

మెట్టపంటలు చేతికి అంది ఇంకెవరకు బాగావున్నాయనీ 10, 15 రోజుల్లో వర్షంలేకపోతే పరిస్థితి యు ప్రమాదకరమవుతుందని ఆర్థిక మంత్రి అని ధారాపురంలో 15 రోజుల్లో వర్షం పడితే పడేళ్ళ తుదుధ్య మాడ సంతి పంట పుష్కలంగ పండగలదని అక్కడ వారు అనుకుంటున్నారు.

మదరాసు ధరలు

మదరాసు, మే 19:

బంగారు-వెండి నేటిమధ్యాహ్నం 1 గంటకు పవరసు 1-8 ఎడ్వర్డుబొమ్మ పేల్చుటాప్సుతో పసా రు. 58-8 0

పెట్టాబంగారు తులం రు. 88 10-0

మూస బంగారు రు 87 4-0

వీసువెండి తులం100 8 రెడి 164 8-0

వేరుశనగ:

(581 పౌ॥ 1-8 ఎప్పుకోస్తా గిడ్డంగులు మెషిన్ పేల్చుటాప్సుతో పసా) కొత్త పరకు "పర్కా" రు. 212 215

వేరుశనగనూనె ఎప్పు పెల్లరీ బిలో8½ (500పౌ) కెడి చిల్లరధర రు 440-448

పెంకాయనూనె (87½ పౌనుల గల) అంబుమూర్కు రు. 82 8-9

ఎం ఎస్ బ్రాండ్ దిల్బా 82-8 9

ఎఫరెస్టు ,, రు. 82-4-9

పిలం లోటస్ బ్యాన్‌బ్రాండ్ 87½పౌ రు. 24 8-9

ఆముదం

500 పౌనులు గల కాలుక ఒకటికి తిరుపర్తూరు, రు. 880-0-0

పంచదార

పారీ రు 88 0 9

కాన్పూరు రు 88-0 9

హైదరాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం)

హైదరాబాద్, మే 19:

బంగారం తు 1-8	86 9 0
వెండి 100 తు.	164 9 0
పసుపుపల్లా	65 80-0-0
పెసలు	61-62-0-0
కందులు	46-8-0-50-0-0
మినుములు	74-0-0-76 8-0
లంకలు	52-0-0 52-8 0
ఉలవలు	86-0-0-86-8 0
కందిపప్పు పెద్దది	60-0-0
కందిపప్పు చిన్నది	57-0 0
పెసరపప్పు	88 0 0-84
మినప పప్పు	100-104-0-0
వేరుశనగపప్పు	106 0-0
ఆముదాలు	60 0-0
చింతపండు	90-0-0-100-0-0
మిర్చి	100-0-0-200-0-0
పసుపులు	54 6 0-55-4-0
ధనియాలు	10-8-0-11 8 0
ఆవాలు	12-8-0-12-10 0
ఉల్లిగడ్డలు	15-0-0-18 0-0
నువ్వులు	98-104

బొంబాయి మార్కెట్

బొంబాయి, మే 19 ఇవాళ బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి.

వెండి(100 తు.)	162-14-0
బంగారం (1 తు)	86-14-0
పౌనర్	87 8-0
కళకత్తాధరలు	160-12-0; 88-8-0; 87-4-0.

న్యూయార్కు ప్రతి జులై వాయిదా ధరలు

న్యూయార్కు, మే 18:

నేటి ప్రారంభం వెల	84 16
నేటి ముగింపు వెల	84 12

ఖమ్మంలో దొంగతనం

ఖమ్మం మెట్టు, మే 16 ఖమ్మం పట్టణం మామిళ్ళ గూడెంలో, కందిరాజు రాధాకృష్ణ రావుగారి యింటిలో అద్దెకు నివసిస్తున్న తూటుకూరు లక్ష్మీ నారాయణ రావుగారి పూరుమను, అర్ధరాత్రి వేళ దొంకలు ఇంట జొరబడి ఎత్తుకొనిపోయారు. దాదాపు వేయి రూపాయిల విలువగల పండి పూరును, బట్టలు వగైరాతోడ దొంకలు అపహరించారు. కొన్ని పిట్టలను రైల్వే కట్టకు పడమరగా పడవేశారు. కొన్ని బట్టలను మాత్రం బదలి పెట్టారు. స్థానిక పోలీసు అధికారులు పంచనామా చేశారు.

ఖమ్మం మెట్టులో హిందీ విశారద విద్యాలయం

ఖమ్మం మెట్టులో హిందీ ప్రేమికుడైన తిరుపతి, హిందీ విశారద విద్యాలయం - ఒకటి నిర్వహించుటకు నిశ్చయించి బడినది. ఈ విద్యాలయానికి ప్రఖ్యాత ఆంధ్ర రచయితలు, హైదరాబాద్ శాసన సభ్యులైన సురవరం ప్రతాపరెడ్డిగారు మే 27 వ తేదీన ప్రారంభోత్సవం జరుపుదురు. (స్వ వి)

అశోక్ (మద్రాసు) లో
మహా క్షత్రియ పారణిక్ గాధ అంతరిక్షదేవి-
శుక్-రంభ (హిందీ)
లో భరత్ భూషణ్, శ్రీ రాయ్,
అలిశాపజర్ & తుళ్ళర్ లాల్ తో
రోజూ 2 ఆటలు: 6-15 & 9 30 లకు.

అజంతా చిత్రాలు

అజంతా ఏజెంటో వ్రాసిన అజంతా చిత్రాలలోని ప్రీతి అందగత్తెలు అ అందచందాలు అ కళాకోమలత్వాలు ఈనాటి మహిళామణులలో అరుదు. మాతృత్వానికి అర్హతనిచ్చే పరిపూర్ణారోగ్యం యీనాటి స్త్రీలలో లోపించింది. విశుద్ధ పదార్థం 'అరుణ' వారికి ప్రత్యేకంగా స్త్రీలకు యేర్పడే గర్భసంబంధమైన దుగ్మతలు అన్నీ తప్పక అంతరిస్తాయి. పరిపూర్ణారోగ్యం లభ్యమౌతుంది.

అరుణ

ఋతుసంబంధ దోషాలను అద్భుతంగా నివారించి ప్రతి స్త్రీకి మాతృత్వ గౌరవాన్ని కలిగించగల ఉత్తమ రసాయనము.

(అన్నీ ముందుల షాపులలోను దొరకును)

ఆయుర్వేదాశ్రమం చిలుకూరు
మదరాసు 17.

ప్రకటన

ఋషివాలి స్కూలు

బాలురు, బాలికలను తయారుచేయు వివాహ వసతిగల హైస్కూలు- జూన్ 22-వ తేదీన ప్రారంభమగును ఇంగ్లీషులో బోధన ఆరోగ్యవంతమైన గ్రామ పరిసరము-ప్రతివిద్యార్థియొక్క ప్రత్యేక శ్రద్ధతీసికొనబడును. సెంట్రిక్ స్కూలు సర్టిఫికేటు, శేష యస్ యస్ యల్ సి (ఇంగ్లీషులోధనకు అర్హీకరింపబడినది) అందరికి హిందీ నేర్పబడును సంవత్సరమునకు ఫీజు రు 200/-లు 5 నుండి 11 సంవత్సరంలోపు కొత్తవిద్యార్థులు 80 మందికి మాత్రమే ప్రవేశముగలదు ప్రాస్పెక్టస్‌కు ప్రిన్సిపాలు, ఋషి వివాలి, ఋషివాలి పోస్టు, చిత్తూరు జిల్లా వారికి (వాసి పొందమ్మను జూన్ 5 6 తేదీలలో వీరిని 201, హబీబుల్లా రోడ్డు, మద్రాసులో కలుసుకొనవచ్చును

నోటీసు

విజయవాడ సబ్ కోర్టులో
O S No 208 of 1948
E P No 4 of 1950

వాది ప్రతివాది పేర్లు మరియు అడ్రసులు
Professor Gari Rao (D H R)
ప్రతివాది పేర్లు మరియు అడ్రసులు
Professor Sekhar (J D R)

ఈ పేర్లుగల వాది ప్రతివాదులు డిక్రీ ఇట్టి ప్రతివాది వ్యాధీనములో నున్న విజయవాడలో నున్న Municipal Door No 9/861 రు కల సుమారు 105 చదరపు గజములు రెండంతస్తుల మేడ పైకోర్టువారి రిలీజు 15—6—1950 తేదీన వేలము వేయబడును కోర్టువారి పాట రు 12,000/- పన్నెండు వేల రూపాయలు మిగిలిన వివరములకు లోగా దినుక వారివలన తెలుసుకొనవచ్చును వేలం వాయిదా 15 6 50

ముసునూరి వెంకటరామయ్య,
వాది తరపు అడ్వకేటు

డా॥ శ్రీదాసు రామస్వామి స్వదేశాగమనం

గుడివాడ పురపాలక సంఘ స్వాగతం

గుడివాడ, మే 17: అమెరికాలో ఉన్నత విద్యనభ్యసించి యం యస్ సి పి హెచ్ డి బిరుదముల పొంది స్వస్థలమైన గుడివాడకు తిరిగివచ్చిన డాక్టర్ శ్రీదాసు రామస్వామిగారికి పట్టణ పురపాలక సంఘంవారు 14 వ తేదీన ఘనస్వాగతమిచ్చారు.

బహిరంగ సభకు వెయిర్మన్ శ్రీ కోగంటి వెంకటరత్నంగారు అధ్యక్షత వహించారు. శ్రీయుత అగ్రయ్యగారు పురపాలక సంఘం తరపున సమ్మానపత్రం సమర్పించారు. సంఘ సభ్యులు, ఉద్యోగులు, పౌరులు, సమ్మానించడం పరిపాటనీ, కాని యిప్పుడొక పాదాన్య కుటుంబీకుని సమ్మానించడం తమ అదృష్టమనీ, జాతీయోద్యమంలో పాల్గొని బ్రిటిషు ప్రభుత్వ హింసలో పుట్టి తదిద్య పభ్యసించి మరి వచ్చిన అహ్వానాన్ని తిరస్కరించి మహోన్నతి అభిమానసారం దేశసేవా కార్యక్రమంలో నిమగ్నులైన మేధావిని దేశభక్తుని సమ్మానించడం తమకు సంతోషం కలిగిస్తున్నదని సమ్మాన పత్రంలో పేర్కొన్నారు.

శ్రీయుతులు సుబ్రహ్మణ్య సుప్తా, రామారావు, బలుసు రంగారావుగార్లు ప్రసంగిస్తూ వారి ప్రతిభావిశేషాలను స్మరించారు.

శ్రీరామస్వామిగారు తమకు జరిగిన సమ్మానానికి కృతజ్ఞత తెలుపుతూ తమ అమెరికా పర్యటన అనుభవాలు వివరించారు.

శ్రీవి. వి చలపతిరావు విద్యుజ్జాతి సంఘం వారలు కూడ సమ్మానపత్రాలు సమర్పించారు.

మార్టేరు మేజరు పంచాయతీ

పోటీ లేకుండా యావన్మంది ఎన్నిక

మార్టేరు, మే 16: తణుకు తాలూకా మార్టేరు మేజరు పంచాయతీ బోర్డుకు సభ్యులందరూ పోటీలేకుండా నే ఎన్నికైనారు. పశ్చిమగోదావరి జిల్లాలో యిప్పటివరకు జరిగిన మేజరు పంచాయతీ ఎన్నికలలో ఒక్క స్థానానికిగూడా పోటీలేకుండ ఎన్నికలు జరిగినగ్రామం ఒక మార్టేరు కె దక్కింది. ఎన్నికైనవారు అధ్యక్షులు శ్రీ ద్వారంపూడి బసివిరెడ్డిగారు, సభ్యులు: శ్రీ కర్రి వెంకటరెడ్డి, శ్రీ పత్తి సత్యం, శ్రీ పత్సెళ్ళ సుబ్బిరెడ్డి, శ్రీ కూంచి అప్పలస్వామి, శ్రీ కర్రి కనకరెడ్డి, శ్రీ కోవాల చిన్నరెడ్డి, శ్రీ కాకాల గోవిందు, శ్రీ బద్దా భూషణం

"అర్చకులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి"

కందివెలుసు, మే 16 తెనాలి తాలూకా అర్చక మహాసభ యిక్కడ నిన్న శ్రీ పత్తిపల్లి హనుమంతరావుగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ పోమరాజుపల్లి వెంకట్రాయుయ్యగారు సభికులకు స్వాగతమిచ్చారు. సుమారు 400 మంది ప్రతినిధులు వచ్చారు.

శ్రీ కె సత్యనారాయణాచార్యులుగారు మాట్లాడుతూ అర్చకుల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం తక్షణ అర్చక రక్షణ కల్పించాలనీ, లేనిపక్షాన ప్రభుత్వంపై న్యాయస్థానంలో దావా తీసుకొనగలమనీ అన్నారు. మరికొందరు కూడ ప్రసంగించిన పిదప తాలూకా కార్యవర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షులు పత్రైనలి పేరయ్యశాస్త్రి, ఉపాధ్యక్షులు కె పర్వతాచార్యులు, కార్యదర్శి మురికిపూడి భీష్మయ్య

చిత్తూరు జిల్లాలో అరవల ఆందోళన

మంత్రి శ్రీ వెంకటస్వామి నాయుడు నిరసన

తిరుత్తని, మే 18 చిత్తూరుజిల్లాలో చిత్తూరు తిరుత్తని మొదలైనచోట్ల తమిళులు హర్షిస్తున్న ఆందోళన, తమిళనాడు కాంగ్రెసు కమిటీ తీర్మానానికి విరుద్ధమని కాంగ్రెసు శ్రేయస్సుకు హానికరమని, మద్రాసుప్రభుత్వ సేవాదాయ ధర్మదాయ మంత్రి శ్రీ కె వెంకటస్వామినాయుడుగారు మా విలేఖరితో సంభాషిస్తూ చెప్పారు.

మదనపల్లిలో మంచినీటి కరవు

మదనపల్లి, మే 18 ఈ పట్టణంలో, త్రాగునీటికి కరవేర్పడింది. బజారు బావులు, యిళ్ళలో బావులు, ఎండిపోతున్నవి. పంచాయితీ బోర్డు వారు ప్రభుత్వంవారు, తక్షణం చర్యలు తీసుకొనకపోయినట్లయితే, ప్రజలు చాలా యిబ్బందిపడవలసి వస్తుంది (పి టి ఐ)

కొత్తగూడెంవద్ద కాకరాల గ్రామంలో అగ్నిప్రమాదం: ధాన్యం, పశువులు, కరెన్సీ దగ్ధం

కొత్తగూడెం, మే 19: ఇక్కడికి 14 మైళ్ళదూరంలో కమ్యూనిటీ కేంద్రమందున్న కాకరాల గ్రామంలో గత శనివారంనాడు పెద్ద అగ్ని ప్రమాదం జరిగి, సుమారు 210 ఇండ్లు 29 పశువులూ, 160 బండ్లు, 900 బస్తాల ధాన్యమూ భస్మమైపోయాయి. అస్తిపంజరములతుదూపాయలజాగా ఉంటుందని అధికారవర్గాలవారు అంచనా వేశారు యా 8000 అకరెన్సీనోట్లు, యాభైన్నర వ్యవసాయ ఉపకరణాలూ కాలిపోయినట్లు కూడ అధికారవర్గ విశేషకు తెల్పుతున్నది.

రామస్వామి అనే ఒక వ్యవసాయదారుని ఇంటిలో మొట్టమొదట అగ్నిహత్తుగా అంటుకొన్న అగ్ని మరి కొన్నిటికల్లా ఊరంతా విజృంభించినట్లు చెప్పబడుతున్నది.

ఈ దారుణ వార్త తెలియగానే డిప్టీకలెక్టరు, సంఘసేవాశాఖ ఉద్యోగి నిన్న టిపిసం అప్పారావు బెల్లి, మురదన్నపేట తహసీల్దారైన అగ్రహారపులకు సంచిపెట్టడానికి 30 వల్లల బియ్యమూ, గోధుమలూ మంజూరుచేశారు ఇండుకట్టు కోడలాని కలవ ఉచితంగా ఇవ్వడానికిగూడ ఏర్పాట్లుచేశారు వ్యవసాయపరికరాలూ, విత్తనాలు యూపంలో తక్కావీలుగా లూ, ఎడ్లూ ఇవ్వడానికిన్ని ఏర్పాట్లు జరిగాయి. పగడు గ్రామాల్లో ఇచ్చినట్లుగా ఇక్కడ ఆలోచిస్తున్నారు. (స్వ వి)

జుజ్జాలరావుపేటలో అగ్నిప్రమాదం

ఖమ్మంమెట్టు, మే 16: ఖమ్మం తాలూకా జుజ్జాలరావు పేట గ్రామములో నున్న అగ్రహారంగా అగ్ని ప్రమాదం సంభవించి 101 ఇండ్లు పరశురామప్రీతి అయినవి. ఇందులో ఒక భవంతిగూడా కలదు. 61 కుటుంబాలు తమ అగ్నిప్రమాదంవల్ల నష్టపడినారు. స్థానిక తహసీల్దారుగారు జుజ్జాలరావుపేటవెళ్లి నష్టపడినవారిని పరామర్శించి వచ్చారు. కంకిపాటి సత్యనారాయణగారు స్వయంగా, ఒక ఏడుంబియ్యాలు, ఏడుం జోన్నలు పంచిపెట్టమేగాక, 500 రూపాయల విలువగల వస్త్రములను పేదలకు పంచిపెట్టారు. శ్రీరామసహాయం అనంతరెడ్డిగారు (పాలేరు) ఎనుం పొగ్యం, ఏడుం జోన్నలు, ఎనిదిరూపాయలరొక్కం ప్రజలకు పంచినారు. (స్వ వి)

చిత్తూరు జిల్లాలో శిస్తు నిరాకరణోద్యమం

కృషికలోక్ పార్టీ నిర్ణయం

చిత్తూరు, మే 15: ఈ జిల్లాలో గ్రామాలను ఎ బి సి అను మూడు తరగతులుగా అవకతవకలుగా ప్రభుత్వం విభజించిందనీ, బి సి ప్రాంతాల గ్రామాల్లో శిస్తు వసూళ్లు ఆపు చేయించాలనీ, జిల్లాలోని క్షామ పరిస్థితులను ప్రభుత్వం గమనించి శిస్తు వసూళ్లు విలుపుదల చేయాలనీ, లేని పక్షంలో యీ నెల 24 నుంచి శిస్తు నిరాకరణోద్యమం ప్రారంభించ గలమనీ, యీ నెల 11 వ శ్రీ పి తిమ్మారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన జిల్లా కృషికలోక్ పార్టీ పర్యవేక్షణ సమావేశంలో తీర్మానించారు.

పశువులను అడవుల్లో పుచ్చితంగా మేపుకొనివ్వాలనీ, పేదలను అక్కడనుండు పుచ్చితంగా కట్టెలు, గడ్డి, తెచ్చుకొనివ్వాలనీ, పేద రైతులు చెరువు, కాల్వ, పోరంబోకులు సాగు చేసినందుకు విధించిన పెనాల్టీలు రద్దు చేయాలనీ, జమీందారీ, యీనాందారీ, భూములన్నిటిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని శిస్తు రివిషన్ యివ్వవలసిందిగా భూ స్వాములపై పట్టిడి తేవాలనీ, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు

జిల్లాలో తమిళులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యీ ప్రచారం ఆపి కట్టాలని కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు

శిస్తు నిరాకరణకు రంగా గ్రామం రైతుల సంకల్పం

చిత్తూరు తాలూకా రంగా గ్రామం రైతులు 14 వ తేదీన శ్రీ పి. రాజగోపాల్ నాయుడుగారి అధ్యక్షతన సమావేశమై ప్రభుత్వం తమ నిర్ణయాన్ని 28 వ తేదీలోగా మార్చుకొనకపోయినట్లయితే జిల్లా కృషికలోక్ పార్టీ వారి తీర్మానానుసారం శిస్తు నిరాకరణకు పూనుకోవాలని నిర్ణయించారు

గుర్తుతెలియని శవం

కాళహస్తి, మే 17: రైల్వేస్టేషన్ సమీపంలో సుమారు 30 సం॥ ముల యువకుడు రైలుకిందపడి మరణించాడు రేలవారి మాసేటప్పయ్యకు తెలిపి, కాలు విఛిదీయబడివుండినవి పోలీసులు శవాన్ని లూడ్చించారు మనిషి ఎవరైనదీ గుర్తించుటకు వీలుకాలేదని రైల్వే అధికారులు అంటున్నారు. (స్వ వి)

తణుకు బాలికోన్నత పాఠశాల

భవన నిర్మాణానికి విరాళాల సేకరణ

తణుకు, మే 17: ఇక్కడ ఉన్న శ్రీ శారదాంబలక్ష్మీ బోర్డు బాలికల హైస్కూలు భవన నిర్మాణమునకు విధి పనులను చేసేనిమిత్తం మొన్న 15 వ తేదీన ఈ దినుకపెద్దలు ఒక కమిటిగా ఏర్పడి విరాళాలు సేకరణ ప్రారంభించారు. పశ్చిమ గోదావరి జిల్లా బోర్డు అధ్యక్షులు కూనంటి శేషారావు దాస్ గారు రెండురోజులుగా ఇచ్చట నుకొనుచు చేసిన పట్టణ ప్రముఖులను కలిసి సంప్రదించి యీ కమిటీని యేర్పాటు చేశారు కమిటీ అధ్యక్షులు శ్రీ పండికం లక్ష్మీనారాయణగారు ఉపాధ్యక్షులు శ్రీ ముళ్లపూడి సూర్యేంద్ర ప్రసాద్, ఎమ్ ఎల్ సి కార్యదర్శులు శ్రీ పోతా ప్రకాశ శ్రీ రామారావు సంచాయతీబోర్డు ప్రెసిడెంటు శ్రీ కారణాల విశ్వేశ్వరరావు శ్రీ పాలగిరి పాలిరెడ్డిగార్లు ఈ హైస్కూలు భవనమునకు (ఒక్కొక్క కిటికీ 3 వేల రూ॥ అయినా) సుమారు 30 వేల రూపాయలు అందజేయబడినవి

ఇంతవరకు విరాళాలు వాగ్దానం చేసినవారు కమిటీసభ్యులు పట్టణప్రముఖులు కలసి, యింటింటికి తిరిగి విరాళాలు సేకరిస్తున్నారు

శ్రీ చిట్టూరి ఇంద్రయ్య బోడపాటలు ఒక గదికి గాను రు 8000/- శ్రీ పేరం కొండ సత్యనారాయణ, యూ పాపయ్య, యూ రామలింగంగారు కలిసి ఒక గదికి రు 8000/- మూర్వాడి సంఘం వారు ఒక గదికి రు 8000/- శ్రీ తుమ్మల పల్లి కృష్ణమూర్తి గారు రొఖ్కం రు 1111/- ఒక గది కర్తగ ప్రముఖులు గమినివారు మూడేలివారు కలిసి 2 గదులకు 6000/-లు యిచ్చుటకు వాగ్దానం చేశారు. (స్వ వి)

భీమవరంలో మరొక హైస్కూలు

భీమవరం మే 16: స్థానిక డబ్ల్యు జి వి. కళాశాల పాలకవర్గంవారు శ్రీ కె వెంకయ్యనాయుడుగారి అధ్యక్షతన మొన్న సమావేశమై కళాశాల ఆవరణలో ఒక హైస్కూలు స్థాపించాలని తీర్మానించారు. ఇందుకుగాను 61 ఎకరాల భూమిచ్చిన శ్రీ పాలచర్ల పి కె మూర్తిరాజుగారిని అభినందించారు. హైస్కూలు భవన నిర్మాణమునకు ధనం సంతర్పణ ప్రయత్నాలు చురుకుగా సాగుతున్నవి

కళాశాల విద్యార్థులు శ్రీ కె నారాయణ మూర్తిగారి అధ్యక్షతన వీరవాసరంలో ఒక బహిరంగ విద్యాకేంద్రం స్థాపించారు. శ్రీ కూనంటి సీతారామదాసుగారు ప్రారంభోత్సవం జరిపారు

ఇలక్ష్మీనాథరావు ప్రభృతులు వయోజన విద్యాకార్యక్రమాలు మొదలైనారు

చిత్తూరు జిల్లా కళాపరిషత్

చిత్తూరు, మే 17 ఆంధ్రదేశంలోని ప్రసిద్ధ కవులకు, గాయకులకు నటులకు ప్రతిభావంతులకు, పుట్టినిలెప్పటికీ, చిత్తూరుజిల్లా పేరుప్రఖ్యాతి ఆంధ్రదేశంలో అంతగా వెలయలేదను అభిప్రాయంతో కవులు, గాయకులు, రచయితలు, వండితులు, నటులు, తదితర కళాభిమానులను సమాకరించి, ఒక కళాపరిషత్తును స్థాపించుటకు కె సభాపతి సి రాజన్, సి వేణుగోపాలరెడ్డి, పి రాజగోపాల నాయుడుగారలు నిశ్చయించారు ఇందులకిమిత్తం మే 27 వ తేదీ మధ్యాహ్నం చిత్తూరులోని తిరుపతిలో సమావేశమై హరిత్యి విశారద జి చెన్నారెడ్డిగారి అధ్యక్షతన కళాపరిషత్ ప్రమాణ సమావేశాన్ని యేర్పాటు చేశారు ఆ సమావేశానికి, జిల్లాలోని కళాభిమానులందరూ రావలసిందిగా వారు కోరుతున్నారు

విద్యార్థుల వేసవితరగతులు

పాలకొల్లు, మే 15 ప గోజిల్లా విద్యార్థిఫెడరేషన్ వేసవితరగతులు తణుకుతాలూకా కొణితివాడలో యీ నెల 29, 30, 31, తేదీల్లో జరుగుతవనీ, రాగోలువారు వెంటనే తమ పేర వ్రాయాలనీ కార్యదర్శి, ఎ వీరాస్వామినాయుడుగారు తెలుపుతున్నారు

భీమునిపట్నం మునిసిపల్ ఉపఎన్నిక

భీమునిపట్నం, మే 15: భీమునిపట్నం మునిసిపల్ కౌన్సిలర్ స్త్రీల ప్రత్యేక స్థానమునకు యిటీవల జరిగిన ఉపఎన్నికలో పోటీలేకుండా శ్రీమతి శేషమపల్లి లక్ష్మీనరసమ్మగారు ఎన్నికైనట్లు తెలిసినది. ఈ నెల 22 సం॥ల మాత్రమే కౌన్సిలర్ లలో పేరి పిన్నవయస్కులు శ్రీమతి, భాగవతుల మహేశ్వరమ్మగారు చనిపోవుటచే యీ ఉపఎన్నిక జరుగబడినది.

"ఇంగ్లీషుకు తృతీయ స్థానం ఇవ్వాలి"

ఆస్థానకవి అభిభాషణ

పేరేశ్వరపురం, మే 16: "త్వరలో ఆంధ్రరాష్ట్రం అవతరించనున్నది. ప్రభుత్వ వ్యవహారాలన్నీ తెలుగులోనే జరగాలి. హిందీ రాజభాష కాబట్టి ద్వితీయస్థానం లభించాలి. ఇంగ్లీషుకు తృతీయస్థానం మాత్రమే లభించాలి" అని ఆస్థానకవి శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రిగారు స్థానిక కళాశాల విద్యార్థుల దర్శనంపుడు తొలి వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు శ్రీ కె కల సూర్యనారాయణరావుగారు అధ్యక్షత వహించారు శ్రీ శాస్త్రిగారు ప్రసంగిస్తూ యింకా యిలా అన్నారు

"ఇంగ్లీషు వాడుకలోకి పోగానే యింగ్లీషు భాషలోలగిస్తారుని వాయకులు అన్నారు కాని యింతవరకు అప్రయత్నాన్నే లేదు అని తీసి వేయడం అసాధ్యమనుపుట్టున్నది. బహుశ యింకా చాలా కాలంపట్టవచ్చని నా అభిప్రాయం"

ఇంగ్లీషు పరంగతి అలా వుండనీ మనభాష అయిన తెలుగుభాష అతి హీనస్థితిలోవున్నది. పాఠ్యగ్రంథాల్లో అనేకతప్పులంటున్నవి. ఇవన్నీ పరిహరించాలి. ఉత్తమ గ్రంథాలను పాఠ్యపుస్తకాలుగ నిర్ణయిస్తే ఉత్తమపాఠాలు విద్యార్థులకు తయారగుతాయి

శ్రీ గరికపెళ్ళ లక్ష్మీనరసింహంగారు మాట్లాడుతూ విద్యార్థులు చేసిన తెలుగులో పద్యాలు వినిపించి విద్యార్థులకు పెట్టాలని పురోభివృద్ధించారు

విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ జాగీశ్వరరావు విశేష పదివాడు పిదపవిందు జరిగింది. హాయంత్రం విచిత్ర వేషాలు, యస్ జి పి పాటకం ప్రదర్శించబడినవి

పంచాయతీ ఎన్నికల ఫలితాల వివరాలు

తెనాలి, మే 19: ఆంధ్రలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల ఫలితాలు తరిగొన్ని తెలియవచ్చినవి అధ్యక్షులు, సభ్యులపేర్లు క్రింద పుదహరించబడినవి.

కూచిపూడి (తెనాలితాలూకా)

అధ్యక్షులు: శ్రీ కాస్తి పాండురంగారావుగారు, సభ్యులు: మేకా వెంకటరత్నం, త్రిపురనేని శేషయ్య, యలవర్తి రామకృష్ణయ్య, గదిని భూషయ్య, కోగంటి భవంజనేయులు, డాక్టర్ గోగినేని వెంకటరమణయ్య, పండితాపాటి జీవరత్నంగార్లు.

కోపల్లె

అధ్యక్షులు: శ్రీ బల్లూరి వెంకటరామయ్యగారు. సభ్యులు: తాయపూడి రామకోటయ్య, ఖుర్గా వీరయ్య, కర్ల పూడి అబ్రహాం, చింతల ధర్మయ్య, దండమూడి పిపోటు, కందుల ఆగస్టిన్ గార్లు.

అనంతవరం

అధ్యక్షులు: శ్రీ కొప్పలపూడి వెంకటరత్నంగారు, సభ్యులు రాధాకృష్ణమూర్తి, ఘంటిపాక్షి ఉమామహేశ్వరరావు, దాసుబోయిన పాండయ్య, బాగల్ల జగ్గయ్య, పిల్ల కేణుగోపాలం, కిడ్లి యేసురత్నం, కలపర్తి కోటయ్యగార్లు

లింగంగుంట

పప్పల రామిరెడ్డిగారు అధ్యక్షులుగాను, పొన్నపాటి నారాయణరెడ్డి, మరెడ్డుల వెంకటకోటిరెడ్డి, ముందడిపల్లి పెదవెంకటప్పయ్య, శ్రీ రామిశెట్టి వెంకటప్పయ్య, పందిల భిక్షాలు, కటకం బ్రహ్మారెడ్డిగార్లు సభ్యులుగాను ఎన్నికైనారు

రేపల్లె మేజరు పంచాయతీ ఎన్నికలు

రేపల్లె, మే 15 నిన్న రేపల్లె మేజరు పంచాయితీ ప్రెసిడెంటు ఎన్నికకు బలగురు, నూర్ని సభ్యత్వ స్థానాలకు 43 మంది నామినేషను జాబులు చేశారు 9 వ వార్డుకు పోటీలేకుండా రజకులస్తుడు కామరాజుగడ్డ యానయ్యగారు ఎన్నికైనారు

ఉరవకొండ మేజరుపంచాయతీ

ఉరవకొండ మేజర్ పంచాయితీకి శ్రీ బుక్కిట్ల బసప్పగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు సభ్యులుగా శ్రీ యం పి వరసింహులు, బి ముద్దప్ప, పలబాల రామన్న, హరిజన పెన్నప్ప, పోనుకూలు భీమన్న గార్లు ఎన్నుకోబడినారు

కంచర్లపాలెం

అధ్యక్షులు-శ్రీ రాళ్లపల్లి వీరయ్యగారు సభ్యులు-చుక్కపల్లి శేషగిరిరావు, గాలి వెంకటరావు, చుక్కపల్లి సర్వయ్య, గాలి వరదయ్య, కలివరపు బూదరు, గుల్లా రాఘవులుగార్లు

కాళహస్తి

శ్రీ ఆర్ రాఘవులుగారు ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు

పెళ్లూరు (ఒంగోలు తా॥)

అధ్యక్షులు శ్రీ పూనపాటి వెంకటరెడ్డిగారు ఉపాధ్యక్షులు, పసుపులేటి పంచయ్యగారు, పెంబర్తు-చేబ్రోలు వెంకయ్య, పెంబేలు సుబ్బయ్య, తిరిక రామయ్య, సుంకర రాఘవరెడ్డి, కొల్లి బాయిన వెంకటస్వామి, పక్కాల బాలయ్య

రాజోలు

ఉపాధ్యక్షులుగా శ్రీ దారపురెడ్డి వెంకట్రామయ్యగారు పోటీలో ఎన్నుకొనబడినారు

సరిహద్దు నిర్ణాయక సంఘం నియమించాలి

ఇచ్ఛాపురంతాలూకా కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

ఇచ్ఛాపురం, మే 16: ఇచ్ఛాపురం తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు కొడ్డు కృష్ణమూర్తిగారిలు ప్రకటించుకున్నారు:

"1936 వ సంవత్సరంలో గంజాం కోరాపుట్టి జిల్లాలను అవ్యాయంగా ఒరిస్సారాష్ట్రంలో చేర్చారు. ఆ విధంగా ఒరిస్సారాష్ట్రంలో చేర్చబడిన ప్రాంతంయొక్క వైశాల్యం 18 వేల చదరపుమైళ్లు సుమారు పదిలక్షల మంది ఆంధ్రులు ఆ ప్రాంతంలో నున్నారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడితే తాముకూడా మాతృదేశంలో కలుపబడుచున్నామని ఇన్నాళ్లుగా ఆ ప్రాంతంలోని ఆంధ్రులు అభిలషించుచూ వచ్చారు. ఇప్పటికైనా తమకాలం ఆసన్నమైనది అని నుంచి తమ శ్రీకాకుళం విశాఖ జిల్లాలను కోస్తాజిల్లాలు కూడ డంబల్ల పేటిలో వ్యవహారాభివృద్ధికవసరమైన ప్రాజెక్టు నిర్మాణం మొదలయిన పేమా జరుగలేదు కనుక తమ జిల్లాలో తమ్మ్యాగ కలుపు కొటకము లప లోపల అనేక బాధలు పడవలసి వచ్చింది. ఈ జిల్లాలను ఆంధ్రప్రాంతములో చేర్చుటకు కాంతివరకు ఆ ప్రాంతంలో తిరిగివుండేది ఆ ప్రాంతంలోని దుడుగూ జలపారుదల ప్రాజెక్టు, విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రం నిర్మించితే ప్రభుత్వానికి ఒకకోటి రూపాయలు ఆదాయంవచ్చి అటు బరంపురంనుంచి ఇటు కొత్తవాడవరకు విద్యుచ్ఛక్తి పుష్కలంగా లభించగలదు

"ఆ ప్రాంతంలోని ఆంధ్రులకు ప్రస్తుతం అనేక అవ్యాయాలు జరుగుతున్నవి. ప్రస్తుతం ద్వంద్వ వియోజక వర్గములవలు జరుగనున్న ఉప ఎన్నికను వాయిదాచేసి పోటర్ల జాబితాను ప్రభుత్వం తిరిగి తయారు చేయించవలెను పార్లమెంటులోని ఆంధ్ర సభ్యులు, ఆంధ్రనాయకులు ఈ విషయాలన్నీ గమనించి సరిహద్దునిర్ణయ సంఘమును వెంటనే నియమించవలసిందిగా కేంద్ర ప్రభుత్వమును కోరవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను"

బందరులో రాజధాని

ప్రదేశకాంగ్రెస్ అధ్యక్షునివద్దకు రాయబార సంకల్పం

బందరు, మే 17 స్థానిక జాతీయ సేవాసంఘం అధ్వర్యమున నిన్న సాయంకాలము పురమందిరమున శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది

ప్రథమముగ శ్రీ ఆర్. వి కుణ్ణుగంటెట్టిగారి ఆకాలమరణమునకు సంతాపము తెల్పుతూ శ్రీ పి యల్ శాస్త్రిగారి తీర్మానమును ప్రతిపాదించగా ఆమోదించారు

తిర్యాత అధ్యక్షులు ఉపన్యసిస్తూ ఆంధ్ర శాసనసభ్యులు తాము చేయబోయే నిర్ణయములకు తమతమ నియోజకవర్గములలోని ప్రజాభిప్రాయము తెలుసుకోవలసినగును, వ్యక్తిగత అభిమానాలతో వాయుసలిచ్చు సలహాలు మనపరిధిదాటనియెడల హెచ్చరించారు "శ్రీబాగ్ ఒడంబడికను గౌరవించాల్సియున్నది ఇందుకుగాను ఆయా ప్రదేశాలలోని శాసనసభ్యులు అందరికి సమ్మతమైన ప్రదేశాన్ని నిర్ణయించి అచ్చట హైకోర్టు పెట్టుట ఉచితము కోస్తాంధ్రులు రాయలసీమ వారి పురోభివృద్ధి కోట్లకొలది రూపాయలు వచ్చించుటకు యిష్టపడుట చేతి రాయలసీమవారు రాయలసీమకు తెలంగాణాకు కోస్తాజిల్లాలకు మధ్యగా యున్నట్టియు బందరును రాజధానిగా ఆంగీకరించాలనీ సలహాయిచ్చారు బందరు కేంద్రమయినా, పామర్రుగా నుంచి నీటిపారుదలగలదైనాయు, సముద్రతీరప్రదేశము గలదని యిన్నీ గమనార్హములుఅనిఅన్నారు, కేంద్రప్రభుత్వము వారు హైదరాబాదు రాజ్యమును విచ్ఛిన్నము చేయకుండ మద్రాసు మన ప్రత్యేక రాష్ట్రము చేయకుండుట గర్హనీయమని తీర్మానము ప్రతిపాదించారు శ్రీయుతులు బి యల్ శాస్త్రి, పి హెచ్ బి శాస్త్రి భాగవతుల రామారావు (వకీలు) గార్లు బెజవాడలో 20 వ తేదీన శ్రీ యల్, సంజీవరెడ్డిగారివద్దకు రాయబారముపల్లి బందరు పట్టణము పక్క ఆంధ్ర రాజధాని నగరము అగుటకు గల అవకాశాలు వివరించిచెప్పుటకు వెళ్ళాలని అడగనున్నారు పథివారు తీర్మానం చేశారు (స్వ వి)

సభలు సమావేశాలు

తెనాలితాలూకా చేబ్రోలులో జూన్ 1 నుంచి 20 వరకు శాసనోత్తర విద్యాలయం నడపబడుతుందనీ, చేరదలచినవారు స్థానిక రైతుపేటలోని జిల్లా కృషికార్ లోక్ పార్టీ పర్యవేక్షణలో తమ దరఖాస్తులను, ప్రవేశ రుసుం రు 5/- లతోపాటు శ్రీయుత విజయరాజకుమార్ చేబ్రోలు పంపాలనీ, ఆహ్వానసంఘ కార్యదర్శి తెలియజేస్తున్నారు

కొండవీడు (గుంటూరుజిల్లా)

అధ్యక్షులు-శ్రీ కొండా హనుమయ్య, సభ్యులు శ్రీ షేకు బుడే సాహెబు, షేకు ఇమాంసాహెబు, వెంకటేసు, మద్దిబోయిన వెంకటప్పయ్య, వంటా విజాం, బసిల వెంకటయ్య, బసిల పాండయ్యగార్లు

బాళీగావుల్ డ్రైవర్ల లైసెన్సుపత్రాలు

ఇచ్చివేయాలని బ్రహ్మాంగారి సూచన

విజయవాడ, మే 17 ప్రతి రాష్ట్రంలోను అనేకమంది మోటారు డ్రైవర్లు తమ వృత్తిని ఆటే పెట్టుకుని వుండేక యితర

క్రీడారంగం:

జాతీయ హాకీ టూర్నమెంటు

మధ్యప్రదేశ్‌మీద హైదరాబాదు గెలుపు; ఢిల్లీ బొంబాయిల మధ్య డ్రా

పెంగుయిన్, మే 18: ఇక్కడ జరుగుతున్న జాతీయ హాకీ చాంపియన్‌షిప్ టూర్నమెంటులో నేడు హైదరాబాదుజట్టు మధ్యప్రదేశ్ జట్టును ఓడించింది. హైదరాబాదు జట్టు ఈ ఆటను 2 గోళ్లు గోళ్ళతో గెల్చింది. మధ్యప్రదేశ్ జట్టు ఒక్క గోలును గూడా కొట్టలేకపోయింది. రెండు హైదరాబాదుకు, మైసూరుకును మధ్య ఆట జరుగుతుంది.

నేడు బొంబాయి ఢిల్లీజట్లు గూడా ఆట ఆడాయిగాని, అది ఎటూ తేలకుండా డ్రా అయిపోయింది. ఇందులో ఎవరు ఎవరికి గాని గోళ్లు కొట్టకుండా ఆట విరిసిపోయింది.

నేటి ఈ ఆటల్లో హైదరాబాదు ఆటగాళ్ళు ప్రదర్శించిన నైపుణ్యం శ్రేష్ఠవర్గంగా వుంది. విన్న వేసిన తప్పులేమీ నేడు దొర్లకుండా చేయ ఎంతో జాగరూకత్వంతో నేడు ఈ ఆటను ఆడారు. వీరి విజృంభిణాన్ని విరోధిద్దామని మధ్యప్రదేశ్ ఆటగాండ్రు ఎన్నో ప్రయత్నాలు చేసారుగాని లాభించకపోయింది.

ఆట ప్రారంభంలో మధ్యప్రదేశ్ వారు కొంత ఉత్సాహాన్ని ప్రదర్శించారు. కాని హైదరాబాదు ఆటగాండ్రైన బిలేలు, మహమ్మదీల నైపుణ్యంవల్ల, వారి ఉత్సాహం చల్లారిపోయింది. ఈ ఇద్దరు మధ్యప్రదేశ్ రక్షణలను చీల్చి చెండాడారు.

ఇంటరవల్ అయినతర్వాత ఇంకా పారి మధ్యప్రదేశ్ వారు హెచ్చులకు పోయారుగాని హైదరాబాదు వారు తమ పారిగూడా వీరిని గట్టిగా శిక్షించారు. ఈ ఇంటర్వల్ అనంతరం ఆట ఇంగ్లీషు విధానాలకు అయిపోతుందనగా హైదరాబాదు వారు రెండు గోళ్లు కొట్టారు. హైదరాబాదువారు మధ్యప్రదేశ్ వారికి కొట్టిన వాళ్లు గోళ్లలోను రెండు బిలేలు కొట్టారు. తిక్కన రెండు గోళ్లలో ఒకదాన్ని లీ, మరొకదాన్ని జగన్నాథరావు కొట్టారు.

ఈ ఆటలో హైదరాబాదు తరఫున, మూచారల్, ఖుదుస్, లీ, వేణుగోపాల్, జానీక్, అహమ్మద్, రుద్రవేలు, జగన్నాథరావు, ఖుద్దూస్ అహ్మద్, బిలేలు, విరంజన్ వేలు, ఆడారు. మధ్యభారత్ తరఫున జఫేర్, రజాక్, పరీఫ్, గణేశ్ గరియా, ఏ ఎస్ ఖాన్, పటేల్, ఆల్ బర్, డబ్ల్యు, కలాజా, బాల్విన్, అంబికాప్రసాద్, సూర్ సింగ్ తో మాక్ ఆర్ ఖాన్‌లు ఆడారు.

అంపైర్‌లుగా తార్‌లాక్ సింగ్ అహూజా వాలియాలు పనిచేసారు.

ఢిల్లీ, బొంబాయిజట్ల ఆట

ఢిల్లీ, బొంబాయిజట్ల మ్యాచి ఆడిన ఆటలో ఢిల్లీవారే ఎక్కువ విజ్ఞానాన్ని చూపించారుగాని లాభం లేకపోయింది గోళ్లుకొట్టేందుకు వీరికి లిక్కిన రెండు అవకాశాలను బొంబాయివారు విఫలంచేశారు. ఇంటర్వల్ అయిన అనంతరం ఆటలో పస్తేమీ లేకుండా పోయింది. ఈ సందర్భంలో సూడా ఢిల్లీవారికి బొంబాయికి గోలు కొట్టే పాత కౌశం చిక్కినిగాని, దాన్ని గూడా బొంబాయివారు కాచుకున్నారు.

ఈ ఆటలో బొంబాయి తరఫున పింటో, కాళ్ళలో, కెంటిల్, పెరాకాపెడిల్ కోట్, పెరుమాల్, పోలంకి డిమెల్లో, బ్రెగాంజా, ముసీర్ హుసేన్ లమ్మా, ఢిల్లీ తరఫున పూరీ, ఒకబీర్ సింగ్, సుర్జా, పెతీ, జయగోపాల్ దాస్, యశ్వంతసింగ్, తారాచండ్ ఖాన్, పిపోరి, గురుచరణ్ సింగులున్నూ ఆడారు. అంపైర్లుగా ఈశ్వరదాస్, ఎడ్వర్డులు పనిచేసారు.

రేపు మహారాష్ట్రా, ఉత్తరప్రదేశ్‌లు మ్యాచ్ ఆడవలసి వుంది.

ఆస్ట్రేలియన్‌లతో ఏం. సి. సి. పోటీ

మొదటి ఇన్నింగ్సులో ఆస్ట్రేలియన్‌లకు 179 పరుగులు

లండన్, మే 18 ఎం సి సి ఆస్ట్రేలియాల మధ్య వానవల్ల నిన్న ఆగిపోయి, నేడు ప్రారంభమైన క్రికెట్ ఆటలో ఎం సి సి వారు మొదటి ఇన్నింగ్సులో 80 పరుగులు మాత్రం చేసి, అంతా అవుటయిపోయారు. ఇవ్వాళ్ల ఈ ఆటకు ఈ మూడుగోలల ఆటలో రెండో రోజు ఆటగానే లెక్కకడుతున్నారు.

వీరి ఈ 80 పరుగులకు ప్రత్యుత్తరంగా ఆస్ట్రేలియన్‌లు తమ మొదటి ఇన్నింగ్సులో 179 పరుగులు చేశారు.

ఆట ముగింపుకు వచ్చేసరికి ఎమ్ సి సి వారు రెండో ఇన్నింగ్సు రెండు వికెట్లకు 19 పరుగులు మాత్రం తీసారు.

ఆస్ట్రేలియన్‌లతో ఎం సి సి వారు ఆడిన ఈ ఆటనుచూస్తే, ఏడుపువచ్చేటట్లుగా వుంది. ఒక్క హాట్చన్ మినహాయిస్తే, తిక్కన క్రిటిక్ ఆట గాండ్రి కాటంగ్ అంతా ఆస్ట్రేలియన్ బౌలింగుముందు ఎందుకు కొరక్కపోయింది ఎం సి సి జట్టులో 10 మంది పెద్ద ఆటగాళ్లు వున్నారు. మిడిల్ సెక్సు ఆటగాడు అల్బర్యూస్ వున్నాడు అంతా వుండిగూడా ఆటను అడ్డాన్నం చేసారు. అసలు వీరి కాటింగు పద్ధతి వీరికి ఉరియైపూడుతుంది. 86 పరుగులు కాక ముందే కెగ్ క్రికెట్ ఆస్ట్రేలియన్ బౌలరు డగ్లస్ రింగ్ రని వికెట్లు పడకొట్టాడు. 13 పరుగులు బ్రిటిష్‌వారు తీసారో లేరో వింట్వెల్ 8 వికెట్లును పడకొట్టాడు ఎం సి సి వారి ఫీల్డింగు గూడా ఆస్ట్రేలియన్‌ల నైపుణ్యం ముందు తేలవంకుతోలేసిందిగా వుంది. చేతులోకి అందిన బాల్గులుబంతులను ఎం సి సి ఆటగాళ్లను కీపరించి తప్పించుకు పోయాయి. ఇదా న్స్ పంపు చేసి వీళ్ళు రెండు చిక్కి తే ఆ రెంటిని బాగుగా చేసారు.

ఆస్ట్రేలియన్‌లు గూడా తమ మొదటి ఇన్నింగ్సులో 179 పరుగులు చేయడానికి ఎంతో కష్టపడవలసి వచ్చింది. 23 పరుగులు తీసేసరికి వీరికి కాలుకు వికెట్లుపడ్డాయి అయితే ఆటజరిగినకొద్దీ వీరి విజృంభణ ఎక్కువైంది. పురదేరి ఆటగాడు నీకహోల్డ్ 88 పరుగులుదాకా పంపాయించాడు. ఇతడు, రిచ్చీ బెనాడ్‌లు కలిసి బిడో వికెట్‌లో 85 నిముషాలకు 46 పరుగులను కలిపారు.

వాడాపు 20 తేలమంది ప్రేక్షకులు ఈ ఆటను దర్శించారు ఎడింబరో ప్రభువు ఆస్ట్రేలియన్‌ల మొదటి ఇన్నింగ్సు పూర్తి అవుతుండగా క్రీడారంగానికి వచ్చారు.

ఆ తర్వాత ఎం సి సి వారు వీకటిలో, తుప్పరలో రెండో ఇన్నింగ్సు ప్రారంభించారు. ఆట అయ్యేసరికి 3 వికెట్లు పడ్డాయి 19 పరుగులు వచ్చాయి.

హార్వెస్ట్ లీగ్ ఫుట్‌బాల్ ఆటలు

బొంబాయి, మే 18 హార్వెస్ట్ లీగ్ ఫుట్‌బాల్ ఫీల్డ్ పోటీఆటలో సెంట్రల్ రైల్వేజట్టువారు ఇండియన్ నావల్ డాక్‌యార్డ్ జట్టుకు రెండు గోళ్లుకొట్టి వారిని ఓడించారు. ఇవ్వాళ ఈ ఆటలు ప్రారంభమైనాయి. వాడాపు 13 టీములు ఈ ఆటల్లో పాల్గొంటున్నాయి.

లాలీ టెక్నీస్ టూర్నమెంటు

ఆర్. కృష్ణన్, టి. కె. రామనాథన్‌లు డబ్ల్యు పట్టా గెలుపు

ఉదకమండలం, మే 8: లాలీ టెన్నిస్‌టూర్నమెంటులో నేడుఆర్ కృష్ణన్, టి. కె. రామనాథన్‌లు ఎన్ కృష్ణస్వామి, టి ఆర్ బసవరాజులను ఓడించి పురుషుల డబుల్స్ పట్టాను గెలుచుకొన్నారు.

ఆంధ్ర ఫుట్‌బాల్ టూర్నమెంటు

క్వార్టర్ ఫైనల్సులో హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్టు జట్టు గెలుపు

రాజమండ్రి మే 18: ఆంధ్ర ఫుట్‌బాల్ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్సులో హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్టు జట్టువారు బళ్ళారి మాల్ పేడియం జట్టు వారిని ఓడించారు.

హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్టువారు బళ్ళారివారికి 4 గోలుకొట్టారు. ఇందులో మూడుగోళ్లను లోకవాదాన్ ఒకగోలును పంపంగి కొట్టారు బళ్ళారి వారు ఒక్కగోలు కొట్టలేదు.

కోయంబత్తూరులో ఫుట్‌బాల్ టూర్నమెంటు

మైసూరు కోయంబత్తూరులకు మధ్య డ్రా

కోయంబత్తూరు మే 18: కోయంబత్తూరు యునైటెడ్ క్లబ్బు వారు పడుపుతున్న అఖిల భారత ఫుట్‌బాల్ టూర్నమెంటులో క్వార్టర్ ఫైనల్సు ఆటలో నేడు మైసూరు నేషనల్ ఫుట్‌బాల్ క్లబ్బు వారికి, కోయంబత్తూరు కింజక్ ఫుట్‌బాలు క్లబ్ వారికి మధ్య డ్రా అయింది.

ఈ ఆటకు పూర్వం కోయంబత్తూరు కింజక్ జట్టు కోలాసు నేషనల్ జట్టువారిని ఓడించి క్వార్టర్ ఫైనల్సులో ప్రవేశించింది.

అంధ్రా ఫుట్‌బాల్ పందెములు

రాజమండ్రి, మే 18 నిన్న పాయంత్రం హిందుస్తాన్ ఎయిర్ క్రాఫ్టు (కెంగుమూరు) జట్టువారికి- బిట్రగుంట దామోదర్ మెమోరియల్ వారికి జరిగిన పోటీ క్రీడారంగమున గత 15 20 పంగిలుగా యీ పట్టణములో ఎరుగనంత తటి ఆసక్తిని ప్రజలలో కలుగజేసినది.

కెంగుమూరు జట్టువారు కీ కే బి బి యింలాబరన్ మృతికి పంతాప సూచకంగా బల్లగిచ్చుటలు చేతికి కట్టుకున్నారు. ఆట ప్రారంభంలో ఆటగాళ్ళంతా ఎవరిస్థానములలో వారు నిలబడి తలలువంచి తమ సంతాపమును తెలియజేశారు. ఒక బ్యాండుమేళము కూడ ఆ సమయమున ఒక విచారగీతమును మేళవించింది.

ఆట ప్రారంభించిన 5 నిముషములకే బిట్రగుంటవారొక గోలు చేశారు కాని అతిత్వరిత ఆట చాలక కిగట్టింది ప్రతి జంటీ-ప్రతితిన్నూ ప్రేక్షకుల అనందోత్సాహములు యినుమడింప కేళా యి బిట్రగుంటవారి ఆటవ్యక్తుల దార్ఢ్యమును-పటుత్వమును-పరుగెట్టగల శక్తిని ప్రతిబింబింపచేశాయి కెంగుమూరివారి ఆట నిపుణతనూ-అనుభూతినీ - ఆకర్షనను చవి చూపించింది నిజముగా ఇదొక ఫుట్‌బాల్ విందులాగున్నది కెంగుమూరువారిలో కెన్నాళ్లు 2 గోలులా ఖచీరు ఒకగోలూ చేశారు కింగు హాల్ ఎయిర్ క్రాఫ్టు బిట్రగుంటజట్టు ను 8-2 గోలులతో జయించింది

(స్వ వి)

బళ్ళారితాలూకాను ఆంధ్రలోనే చేర్చాలి

ఆదవాని పట్టణ కాంగ్రెసు విజ్ఞప్తి

ఆదవాని, మే 16 ఈ పట్టణ కాంగ్రెసు కార్యవర్గంవారు, మొన్న యిక్కడ జిల్లాకాంగ్రెసు కార్యాలయంలో, శ్రీ బి హనుమాన్‌సింగుగారిఅధ్యక్షతన సమావేశమై బళ్ళారి తాలూకా మైసూరులో చేరుటకు, బళ్ళారి ఆంధ్రులు యేమాటికీ యిష్టపడరని, ఆ తాలూకాను ఆంధ్ర రాష్ట్రంలో నే చేర్చాలని తీర్మానం చేశారు

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్యగారు ఏ ప్రదేశము తమకు కావలెనని తమకు తాము అడుగులో మరి, బాటంతిటని యాధేచ్ఛగా మైసూరులోచేర వంగీకరించే ప్రాంతాలను వంతోసు పూర్వకముగా స్వీకరించేదమని, అనిపట్టు ప్రతికలద్వారా తెలిసి, కొద్దిరోజులకే, బళ్ళారి తాలూకాను పరిపాలనాపరిధ్యంధృష్ట్యా మైసూర్లో చేర్చవలెనని వ్యాయమూర్తి మిత్రాకు రహస్యంగా విజ్ఞాపన పంపులచే, వారి మాట నిలకడను శంకించవలసివస్తున్నదని అంటూ మైసూరు ముఖ్యమంత్రిగారి వైఖరిని నిరసిస్తు తీర్మానించారు

కర్నూలు నియోజకవర్గమండి ప్రజాసభ స్థానమునకు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ హెచ్ నీలకంఠారెడ్డిగారికి అఖండ విజయం చేకూర్చుటకు సభలు వగైరా జరిపి ప్రచారం చేయుటకు తీర్మానించారు. (స్వ వి)

ఇవటూరి వీరబసవ రాజుగారి మృతి

పశ్చిమగోదావరి ప్రసిద్ధ కాంగ్రెసు వాది

మూలేరు, మే 16 ప్రముఖ కాంగ్రెసు వాదిఅయిన యేలేటి పాగు గ్రామ కాపురస్తులు యివటూరి వీరబసవరాజుగారు 64 ఏట 13 వ తేదీ ఉదయం చనిపోయినారని తెలుపుటకు విచారించుచున్నాము.

వీరి భార్య, కుమారుడు అరుగురు మనుమలు ఉన్నారు సహాయనిరాకరణోద్యమము నకు మహాత్మా గాంధీజీ పిలుపు రాగానే 1920 సంలో తన కరణము వృత్తికి రాజీనామా విచ్చి ఉద్యమములో చేరారు అప్పటినుంచి ఈ సంస్థలోనే ఉండి ప్రజాసేవలో నిమగ్నులైనారు 1930 నుంచి 1985 వరకు ఎన్నడూ పోటీఎరుగక తన నియోజకవర్గమునుండి ఆంధ్రకాంగ్రెసు కమిటీకి సభ్యుడుగా ఉంటూ వచ్చారు 1984 నుంచి 1987 వరకు తణుకుతాలూకా కాంగ్రెసు కార్యదర్శిగా పనిచేశారు. 1987 సంలో మొదటి మద్రాసు కాంగ్రెసుప్రభుత్వము రాజీనామా నిచ్చిన కరణములకు తిరిగి వారి వుద్యోగములు వారికిప్పించారు అదే సంలో తూర్పుగోదావరిజిల్లాలో ఆంధ్రకరణముల మహాసభ శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారి అధ్యక్షతన జరిగినది ఆ సభలో పంతులుగారు యీ కాంగ్రెసువాదియొక్క సేవను కొనియాడి వారికి బహుమతి యిచ్చారు.

రాజకీయ బాధితుల దావా:

అనుకూలంగా రేపల్లె మున్సిఫ్‌కోర్టు తీర్పు

రేపల్లె, మే 16: రాజకీయ బాధితులగు పట్టమూడి కామేశ్వరరావుగారు మరికొందరు రేపల్లె జిల్లా మున్సిఫ్ కోర్టులో తమకు ప్రభుత్వమువారిచే గంగడిపాలెంలో యివ్వబడిన భూములలో ప్రతివాదులైన మేకా బలరామయ్య వగైరాలు అక్రమముగా ప్రవేశించుటకు ప్రయత్నము చేయుచున్నారని, ఇంజెక్షన్ పుత్తిర్యుల ద్వారా వారిని భూములలో ప్రవేశించకుండా నిషేధించవలసినదని కోరుతూ వేసిన దావాను కోర్టు మున్సిఫు వి వెంకటరమణగారు, విచారించి నిన్న వాదుల పక్షం డిక్రీ ఇచ్చారు. వాదులపక్షం వి యస్ కె వాసుదేవరావు గారు ప్రతివాదులపక్షం ఎ భీగవంతిరావు గారు వాదించారు. (స్వ వి)

మేజర్ జనరల్ మహదేవ్‌సింగ్

మదరాసు, మే 18: మేజరు జనరలు మహదేవ్ సింగ్ గారు భారతీయ సైన్యం క్వార్టర్ మాస్టరు జనరలు ఢిల్లీ మండి విమానంలో యీవాళ మదరాసు వచ్చారు మదరాసు ప్రాంతీయ సేవాని మేజరు జనరలు మెహతా గారు వారికి విమానాశ్రయంలో స్వాగతి మొసగారు.

సవభారత నిర్మాణానికి జరుగుతున్న కృషి

అడ్లాయ్ స్టీవెన్సన్ అభినందన

న్యూఢిల్లీ, మే 18 భారతదేశంలో నూతన ఆశను, నూతన విశ్వాసాన్ని, నూతన పౌరుషక వ్యవస్థను నిర్మించ భారత మహాజనులు, భారత ప్రభుత్వము ధైర్యసాహసాలతో చేస్తున్న కృషిని బాగా రతి పర్యటనంలో నేను కన్నులారచూచాను ఈ కృషి బాగా ప్రశంసనుపాత్రమైంది భారతదేశ ఆశయాలు సఫలమవుతున్నవనే జాతీయోద్యమము స్ఫురపడింది, అని అమెరికన్ డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్షుడు అడ్లాయి స్టీవెన్సన్ నేటి బాయంకాలం యిక్కడ జరుపబడిన విందులో ప్రకటించారు నేటిరాత్రి యిక్కడి రిక్రాడ్డు రేడియో ఉపన్యాసం చేస్తూ స్టీవన్‌సన్ యింకా ఇలా అన్నారు పంచవర్ష ప్రణాళిక నిర్వహణను, కమ్యూనిటీ ప్రాజెక్టులు, మతి పాడు రవ్య కార్యక్రమాలాలు, పారిశ్రామికాభివృద్ధి మున్నగువాటి విషయమై నేను స్వయంగా చూచినదంతా నాకు ఆశ్చర్యం కలిగించలేదు అవన్నీ జాగ్రత్తగా పథకమైనవి కాని భారతదేశం దీర్ఘము, కష్టభూయిష్టము అయిన పథంలో ముందుకు వెళ్లాల్సివున్నది ఈ పురోగమనంలో ఒకానొకప్పుడు కాలి మీ గోలు పోకడం తటస్థించవచ్చు ఒకానొకప్పుడు వచ్చు ఒకానొకప్పుడు ఆశయం పథం నిండ వచ్చు ఒకానొకప్పుడు సైన్యాభావం పైకొనవచ్చు ఇవన్నీ, భారతదేశంలో బాగా పేరొందిన విశ్వాసంతో కష్టపడి పని చేయడంతో, నిరంతరోత్సాహంతో నీటితో దుగా వున్న జనశక్తి, మేధాశక్తి, ప్రకృతి సంపదలతో లక్ష్యం చేసుకొన వీలవుతుందని భారతీయులు తప్పక తమ లక్ష్యం సాధిస్తారని నేను విశ్వసిస్తున్నాను.

అమెరికా విషయమై దురభిప్రాయము

ఆసియాలో అమెరికా వైఖరి విషయమై ప్రబలివున్న అపోహలు వాటి ఆశ్చర్యం కలిగించాయి అమెరికా పాత్రాజ్యరిత్వాన్ని అభినందిస్తున్నవని మాటలు, కమ్యూనిజమును అమెరికా అయోధిక్కి నిరోధించ గోరుతున్నదనే మాటలు, తన జీవిత విధానాన్ని అమెరికా యితరదేశాల తలకు అంటగట్టజూస్తున్న దనే మాటలు అమెరికా పోకాయి విప్లవంద్వారా అమెరికా వ్యవస్థాత్మక దేశమైంది ప్రతి దేశము తన భవితవ్యానికి తాను కర్తగా వుండాలనే విశ్వాసం అమెరికన్ మహప్రస్థత్వంలో గాఢంగా నాటుకొని వుంది. లక్షలాది ప్రపంచ ప్రజలకు, ముఖ్యముగా ఆధ్యాత్మిక విషయాల్లోనూ, సైద్ధాంతిక విషయాల్లోను ప్రపంచానికంతటికి జాయకత్వం వహించిన ఆసియాఖండ ప్రజానీకమునకు సుఖజీవనమును కల్పించడమే విరంతరత్వానికి ఉత్తమ ప్రతిక్రియ అని మేము విశ్వసిస్తున్నాము. ప్రతి దేశము నిర్మాణోధంగా తన భవితవ్యాన్ని తానే నిర్ణయించుకొనే రోజు త్వరలో వస్తుందని నేను ఆశిస్తున్నాను అట్టి సమయం వచ్చేవరకు ఆయాజాతుల సమన్వితులై వుండాలని, ఇతర దేశాలు దురాక్రమణ చేస్తవని లేదా అంతరంగిక తిరుగుబాటు జరుగుతుందనే భయపడుతూ తేలిస్తున్న దేశాలకు సహాయం చేయు సిద్ధంగా వుండాలని మేము భావిస్తున్నాము”

ఎరువుల కుంభకోణం కేసు విచారణ

నానావతీ కంపెనీ మాజీ మేనేజర్ సాక్ష్యం

న్యూఢిల్లీ, మే 18 నానావతీ అండ్ కో ప్రభుత్వంవారికి సరయి చేసిన ఎరువులకు యెక్కువ ధరతీసుకునేరావడానికి కుట్ర చేశారనే నేరం పై ఎరువులశాఖ మాజీడైరెక్టరు శ్యామి, శ్రీ ఎస్ వై కృష్ణస్వామి, ఇంకా 6 గురిపై తెచ్చిన కేసు విచారణ నేడు స్పెషల్ జడ్జి గురుదేవ్ సింగ్ యెదుట ప్రారంభమైనప్పుడు నానావతీ అండ్ కో ఢిల్లీశాఖ మాజీ మేనేజరు ఎల్ ఎన్ సోరా సాక్ష్యమిచ్చారు

1947 సంలోనూ తాను మొత్తం 3,000 రూపాయలకు 16 నానెక్కు తియారుచేసిన విషయాన్ని నేడు శ్రీ సోరా ధృవపరిచారు. పత్రం గుర్తు పెట్టిన కాగితాలు దొంగ కాగితములని సోరా తెలిపారు హెడ్డాఫీసుకు అన్ని బాధపుల విషయమై తాను సరిదైన వార్తలు పంపిస్తుంటాడా ఆయన తెలిపాడు

పత్రం చుక్కలు కాగితాలు ముద్దాయిలైన ఆఫీసర్లకై ఖర్చు చేయబడినవి ఆయన యిందులో తెలిపి వుండెను

1947 సంలో జూలైలో శ్రీ కృష్ణస్వామి గారు నానావతీ కంపెనీ డబ్బులో నుంచి తేను కొంత కొయ్యసామగ్రి కొన్నాను అని అతను తెలిపాడు

ప్రభుత్వోద్యోగులు వింగులకు సంబంధించిన కాగితాలు సోరా గుర్తుపట్టాడు

విచారణ రేపటికి వాయిదా పడింది

ట్రాంకంపెనీ రిసీవర్ సైకేసు

ప్రెసిడెన్సీ మెజస్ట్రీటు కోర్టులో విచారణ

మదరాసు, మే 19 ట్రాంకంపెనీ రిసీవర్ పీ జీ బ్రూక్సు ప్రాసిక్యూషను కేసులో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి శ్రీ హెచ్ వటరాజన్‌గారు ఏప్రిల్ 11 వ తేదీన పి జీ బ్రూక్సు బియర్డు పెల్ గార్లలో జరిగిన సంప్రతింపును గూర్చి నిన్న మధ్యాహ్నం ప్రాసిక్యూషన్ తరపున సాక్ష్యమిచ్చారు

పత్రికా విలేకరులు బ్రూక్సులో జరిపిన గోష్ఠియందు విలేకరులు వేసిన ప్రశ్నలకు ఆయన ఒకానొక సమాధానాలను తాను జ్ఞాపకం ఉంచుకొనినవి మిత్తం తన పుస్తకంలో ఆయా వాక్యాలు తనకు / అవసరమని తోచిన వాటిని గుర్తుంచిన వ్రాసుకొని తన వాత పత్రికలో వికిదపరచి అర్థమయే పద్ధతిలో వ్రాసి ప్రకటించినట్లు సాక్షి సేటు ప్రాసిక్యూటరు ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు

అదే సంప్రతింపులో బియర్డు పెల్ కూడా హాజరుగానుండినట్లును ఆయన పేరులో ఒక ప్రకటన కూడా బ్రూక్సు తను కిచ్చి ప్రకటించమన్నాడని కూడా సాక్షి చెప్పాడు

క్రాసు పరీక్షలో సాక్షి బ్రూక్సు తను చేసిన ప్రశ్నకు సమాధానంగా తన మరణులమీద పనివాడు లభించేట్టయితే కేసు ర్వి సు సమస్యలేని విధముగ జరుపవచ్చునని ఉద్దేశ్యం తనకున్నదని ఆయన అభిప్రాయం సూచించినట్లు సాక్షి అన్నాడు.

అట్టి అభిప్రాయం బ్రూక్సు తెలిపియుండలేదని ఆయన అంటున్నాడని డిఫెన్సు అడ్వకేటు సాక్షిని అడిగా అదేఅభిప్రాయం తనకు తో చేవిధముగ బ్రూక్సు తన ప్రశ్నకు సమాధానం చెప్పాడని సాక్షి తెలిపాడు

ఈ భాగం తెలిపే మాటలు హిందూ పత్రికలో యేల ప్రకటించబడలేదనే ప్రశ్నకు బదులుగా ఆ పత్రికాప్రతినిధి సంప్రతింపు మధ్యలో వచ్చాడని సాక్షి తెలియపరిచాడు.

శ్రీ ఆర్ గోపాలన్‌గారు అడ్వకేటు ట్రాంకే ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడు కడ ప్రాసిక్యూషను సాక్షిగా వాంగ్మూలం ఇచ్చారు.

ఏప్రిల్ 11-వ తేదీన ట్రాంకే కంపెనీ రిసీవరు వ్యాధీపరమనుకుంటున్నట్లును అందువల్ల కంపెనీ సర్వీసును మూసివేయక తప్పింది కాదని ఒక నోటీసు కంపెనీ నోటీసు బోర్డులో ప్రకటించబడి యుండెనని ఆ సంగతి తనకు ఆ రోజు పా ర్ గంటలకు తెలియపరచబడిందని సాక్షి అన్నాడు

వాచ్‌అండ్ వార్డు సిబ్బంది కొందరు సమస్తాలు, వేతనాలు ప్రావిడెంటు ఫండు మొదలైన లెక్కలను ప్రాసేందుకు ఏప్రిలు 11 వ తేదీ తరువాత కూడా నియమింపబడి యున్నారని సాక్షి చెప్పాడు

డిఫెన్సువ్యాయవాది: కొంతమంది వాచ్ అండు వార్డు సిబ్బంది కొందరు సమస్తాలు యింకా పనిచేస్తున్నారని చెప్పినారుకదా వారెవరో చెప్పి నియమింపబడియున్నారు?

జ-ఎవరు వారిని పనిలో నుంచి యున్నారో చెప్పజాలను

శ్రీ అయ్యావూగారు పైయూనియన్ సెక్రటరీ పారిశ్రామిక ట్రిబ్యునల్ బద్ద ట్రాంకేకంపెనీ పని వారి తగాయిదా విచారణలో సున్నదశ ఏప్రిలు 12 వ తేదీ నికంపెనీవారు ముందుగా నోటీసులేకుండా హఠాత్తుగా పత్రీసు ఆపివేసిన సంగతిపూర్వి సాక్ష్యంలో చెప్పారు

అంతటితో కేసు విచారణ మరుసటి రోజుకు వాయిదా వేయబడింది

మరణ సుంకాల బిల్లును ఆమోదించాలి

పంజాబ్‌రావ్ దేశముఖ్ ఉద్బోధ

భోపాలు, మే 19: అన్నితరగతుల వారు ముఖ్యంగా ధనికులు మరణసుంకాల బిల్లును అరమరలు లేకుండా ఆమోదించాలి ఈబిల్లుపై ఈపార్లమెంటుసమావేశములో కొంత తర్జనభర్జన జరిగింది బహుశా సమావేశం యింకా చర్చజరుగుతుంది అని భారతప్రభుత్వ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ నేడు యిక్కడ ఉద్బోధించారు

భోపాలు క్లబ్బు కార్యకర్తలకు చేసిన విందులో ఉపన్యసిస్తూ దేశముఖ్ ఇంకా యిలా అన్నారు స్వతంత్ర భారతములో సంపదకొద్దిమంది చేతులలో కేంద్రీకృతమై వుండకూడదు ద్రవ్యం కొద్దిమంది చేతులలో వుండకుండా చేయడమును, సంపదలో వ్యత్యాసం తగ్గించడమును ఈ బిల్లు వుద్దేశం ఈ బిల్లుపై ఎన్ని భేదాభిప్రాయాలున్నా ఈ బిల్లు ప్రజల ఆశయాలకు అనుగుణంగావున్నదనేమాట, శ్రేయోరాజ్య ఆశయసిద్ధికి తోడ్పడుతుందనేమాట నిశ్చయము”

శ్రేయోరాజ్య లక్ష్యమును సాధించడమే పంచవర్ష ప్రణాళికయొక్క ధ్యేయము ఈ పథకం ముంబాయిదాకూర్చి దగనిది కాదు ప్రజల వాంఛలకు అనుగుణంగా దాన్ని యెప్పుడు బట్టితే అప్పుడు మార్చుకోవచ్చు ఈ పథకం ఒకపార్టీ పథకంకాదు జాతీయ పథకం దేశము సందరి అన్ని రాజకీయ పక్షాలవారితోను ఆలోచించే ఈ పథకాన్ని తయారు చేశాము. వారి సూచనలను పథకంలో చేర్చాము, కనుక ఈ పథకాన్ని అమలు చేయడంలో అందరు తోడ్పడాలి అవసరము స్వల్పకాలంలో భారతదేశము పంపక సమృద్ధిమైనదిగావుండాలని ప్రధాని నెహ్రూ వాంచిస్తున్నారు కనుక నే ఆయన తన పర్యటనలను ఈ పథకాన్ని విజయవంతం చేయడంపై కేంద్రీకరిస్తున్నారు.”

రాజకీయ బాధితుల పట్ల ప్రభుత్వ వైఖరి

పశ్చిమ గోదావరి జిల్లా సంఘ నిర్ణయం

భీమవరం, మే 18: రాజకీయబాధితులపట్ల ప్రస్తుత మద్రాసు ప్రభుత్వం అవలంబించుచున్న నిరాదరణ వైఖరికి నిరసనగా పశ్చిమ గోదావరిజిల్లా రాజకీయ బాధితులలో కొంతమంది జట్టు జట్టుగా వచ్చి జిల్లా కలెక్టరు కా ర్యాలయం వద్ద సత్యాగ్రహం చేయుటకు మున్నే మరికొంతమంది ఒకరి తరువాత మరొకరు రాష్ట్ర కాంగ్రెసు భవనం ఎదుట ఆ మరణ నిరాహార దీక్ష కూర్చుంటుకున్న నిర్ణయించినట్లు పదకు సంఘ కార్యదర్శి గాదిరాజు విశ్వనాథరాజుగారు ప్రకటిస్తున్నారు ఈ పుణ్యదినం ఎప్పుడు ప్రారంభ మవుతుందో పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయ బాధితుల సంఘ సమావేశం తీసుకున్న నిర్ణయం ఇంకా అందలేదు.

“విభజనసంఘ నిర్ణయాలను ఆంధ్రులు కట్టుబడివుండరు”

గుంటూరుజిల్లా సమాజవాది యువజన మహాసభవారి తీర్మానాలు

దుగ్గిరాల, మే 18 - రాజాజీ మంత్రివర్గం నియమించిన రాష్ట్ర విభజన సంఘం ప్రజల అమోదం పొందలేదు కనుక ఆ విభజన సంఘంవారు చేసే నిర్ణయాలకు ఆంధ్రులు కట్టుబడివుండ నవసరంలేదని భారత ప్రభుత్వానికి తెలియచేయవలెనని ఇక్కడి రెండు రోజులనుంచి జరుగుతున్న గుంటూరుజిల్లా సమాజవాద యువజన మహాసభలో నిన్న కొన్ని తీర్మానాలు చేశారు

ఈసమావేశానికి మంత్రెడ్డి సుబ్బరాజుగారు అధ్యక్షతవహించారు ఈమహాసభల 3 వ రోజు కార్యక్రమం లో జరిగిన ప్రతినిధుల సమావేశంలో తీర్మానాలను గురించి సుదీర్ఘ సంవాదం జరిగింది శ్రీయుతులు ఎస్ వి ఎల్ నరసింహారావు, ఐ జక్రధర్, ఎస్ వెంకట్రావు, నీలం రాఘవయ్య, పి హనుమంతరావు ప్రభృతులు చర్చలలో పాల్గొన్నారు

ఆంధ్రరాష్ట్రసిద్ధికి అవశ్య త్యాగం చేసిన పొట్టి శ్రీరాములుగారికి తోహదులర్పించుతూ ఆయన ఏ ఆశయాల కొరకై ఆత్మబలిచేశారో ఆ ఆశయాల సిద్ధికి కృషి చేయవలసి నందిగా యువకులకు విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం చేశారు పొట్టి శ్రీరాములుగారి మరణానంతరం తమ పదవులకు రాజీనామాలివ్వడం ద్వారా ఆంధ్రలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడవలసిన అవసరం విశదీకరించిన ప్రజా సోషలిస్టు పార్టీకి చెందిన శాసన సభ్యులను ప్రశంసించుతూ మరొక తీర్మానంచేశారు. ఆంధ్రరాష్ట్రంలో త్వరగా ఎన్నికలు జరిగేటంతకు కృషి చేయవలసిందిగా ప్రజా సోషలిస్టు పార్టీని, ఆపార్టీ జాయకుడు ఎ కాళింగపంతులుగారినీ అభ్యర్థించుతూ మరొక తీర్మానం చేశారు రాజాజీ మంత్రివర్గం విభజన సంఘం నిర్ణయాలు ప్రజాభిప్రాయానికి విరుద్ధమైనవి కనుక ఆ విభజన సంఘంవారు చే

అగురు

మనోహరమైన పరిమళము గలది

శ్రేష్ఠమైన సుగంధ ద్రవ్యములతో తయారు చేయబడి మనోహరమైన పరిమళము నొసగు బారకదేశ సుగంధ ద్రవ్యములలో అగురు చాల పేరొందినది

బెంగాల్ కెమికల్

కలకత్తా బొంబాయి కాన్పూరు

యజమాన్యులు:

ఎఫ్. దేశాయ్ గౌండర్ & కో,

41. బందరుహౌస్ మద్రాసు

అమ్మకము

కాకినాడ (తూ గో జిల్లా)లో స్టీమ్ లాంచి అమ్మకమునకు సిద్ధముగా వున్నది వివరములు: గ్రాస్ 22 టన్నులు; నెట్ 13 టన్నులు; కాంపౌండ్ వర్టికల్ ఇంజను 75 హా వ; పొడవు 53½ 7" వెడల్పు 10 అడుగులు చేయబడినవుడు డ్రాఫ్ 3'-3"; 25 ప్రయాణీకుల కపాసిటీ గలది వివరములకు: బాక్సు నెం. 4/887 C/o ఆంధ్రపత్రిక మద్రాసు - 1.

గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ శాఖ

మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టమ్

(జనరేషన్ సర్కిల్)

లేసిక్ బ్రిడ్జి పవర్ స్టేషన్ వద్ద, కాలిపోని నీరు బొగ్గును బూడిదమండి యేరుటకు & విక్రయించుటకు టెండర్లు

యం ఇ యస్ పవర్ స్టేషన్, లేసిక్ బ్రిడ్జి మద్రాసు - 12 వందలి తిరువళీసు వందు దిగువ పంతికముదాటు లేసిక్ బ్రిడ్జి పవర్ స్టేషన్ వద్ద కాలిపోని నీరు బొగ్గును బూడిదమండి యేరుటకు మరియు విక్రయించుటకు టెండర్లు" అని కవర్లపై వ్రాయబడి, సీలుచేసిన కవర్లలో పంపబడిన టెండర్లు 30-5-1958 తేది పా॥ 3 గంటల వరకు దాఖలు చేసికొనుట.

దిగువ వివరింపబడిన వారి ఆఫీసు వందు ఉ॥ 11 గంటలనుండి పా॥ 3 గంటలమధ్య పెట్టు కథనము టెండర్ ఫారాలు తో పాటు 30-5-58 వరకు చెల్లించి పరిమాణముల బిల్లులో కూడా గల టెండరు నోటీసు పొందవచ్చును

డిపార్టుమెంటలు ఫారములో పంపబడియు నిర్లక్ష్యంచేయబడిన లేక లోగా దాఖలు కావలియు, టెండరు నిరాకరింపబడును

ఏ కారణములు లేక కేవలం ఒకటే గాని లేక అన్ని టెండర్లను గాని నిరాకరించు హక్కు దిగువ పంతికముదాటు రిజర్వు చేసికొని యున్నాము.

(సంతకం) వి పవ్వు,

లేసిక్ బ్రిడ్జి } సూపరింటెండింగ్ ఇంజనీరు (జనరేషన్)

మద్రాసు-12 } మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టం

మిషన్ హైస్కూలు

బర్నాపురము, పశ్చిమగోదావరిజిల్లా

లెక్కలు, సైన్సు బి. యి. డిలు తెలుగు పండితులు, ఫిజికల్ ఉపాధ్యాయుడు కావలెను. జీతము మేంటు స్కేలు ప్రకారము. తత్సంబంధిత లిఖితపత్రములను దరఖాస్తు ప్రధానోపాధ్యాయునికి గుంటూరు కోటి జిల్లా విద్యాశాఖాధికారికి (ఏలూరు) పంపగలరు

హెడ్ మాస్టరు

టెండరు నోటీసు

బర్నాపు పేటతాలూకా ఎద్దవూడి గ్రామములో పెంచేసి యుంటే శ్రీ రాయపాటి వెంకట్రావు స్వామి వారి దేవస్థానమునకు చెందిన గోపురాలు యితర మరమ్మతులు పూర్తిచేయుటకు 31—5—1958 తేదీలోగా టెండర్లు కోరబడుచున్నవి వివరములు మేనేజింగ్ ట్రస్టీగారి ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును

దరిశి వీరరాఘవస్వామి,

మేనేజింగ్ ట్రస్టీ,

పొలేపేట, అరండల్ పేట పోస్టు,

గుంటూరు

32 సంవత్సరముల అనుభవముగల

రెడ్డి అండ్ కో. (రజిస్టర్డ్)

ప్రథమశ్రేణి భాగస్వాములు

కుష్ఠు, బొల్లి, కీళ్ళవాతము, తామర

కేవలము ఔషధము

రెడ్డి అండ్ కో., గూడవల్లి (కృష్ణా జిల్లా)

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty Street, Madras.

పెదబోదనం ఇరిగేషన్ ప్రణాళిక

ప్రభుత్వ పునఃపరిశీలన: శ్రీ వరదాచారి ప్రకటన

కర్నూలు, మే 15 పెదబోదనం ఎక్ యిరిగేషన్ ప్రణాళిక సాంకేతిక విషయాల దృష్ట్యా విరమించుకున్నామని ప్రభుత్వం తెలియజేసిందనీ, అయితే దానికి గల ప్రాముఖ్యతి దృష్ట్యా విషయం పునః పరిశీలన జరుపవలసినదిగా తాము ప్రభుత్వాన్ని కోరినామనీ కడప కర్నూలు కాలువ ప్రాజెక్టు వుద్యోగి శ్రీ డబ్ల్ యస్ వరదాచారిగారు మొన్న జిల్లా కలెక్టరు శ్రీ మాధవరావుగారి ఆధ్యక్షతన జరిగిన ప్రాజెక్టు కార్యకలాపాల సంఘపు సమావేశంలో తెలియజేశారు. ఈ కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతంలో జరుగుతున్న పని సమీక్షిస్తూ శ్రీ వరదాచారిగారు, యీ సంవత్సరం అమెరికా నుంచి అనుకున్న వ్యవసాయ పరికరాలు దిగుమతి అయ్యేలా కాకపోవడం వల్ల ప్రాజెక్టుపని అంతా ఆపరికరాలు లేకుండా జరగవలసి వుంటుందని సూచించారు

సంద్యాల ప్రాంతంలో రెండవ పంట వలన అదనంగా 500 టన్నుల ధాన్యం 3000 ఎకరాలలో పండిందనీ, జపాను పరిపాసు విధానం ప్రజలకు ఎక్కువగా చూపబడిందనీ కొవిలపల్లి పూటీ కేలను వేద్యయోగ్యంగా మార్చే ప్రణాళికను చీఫ్ యింజనీరు ఆమోదించారనీ, రేగులవాసు, పల్లవాసు, జూకపల్లి యిరుగుంట్ల ప్రణాళికలు విచారణలో వున్నవనీ, తెలియజేశారు

ప్రాజెక్టుకు బడ్జెటు నుంచి కేటాయించిన వివరాలు తెలియజేస్తూ సంద్యాల తాలూకా అనుపత్తిని అభివృద్ధి పరచడానికీ, 100 నీటి బావులు త్రవ్వడానికీ 82 జూనియర్ వేసిక్ పాఠశాలలు నెలకొల్పడానికి ప్రభుత్వం నిధి యించిందనీ తెలియజేశారు.

పెదపకర్నూలు పట్టణ దుకాణాల పరిధిలో సంఘమునకు రు 500/- లు మంజూరు చేసే విషయం చర్చకు వచ్చింది. ప్రజలకు నివారితమైన ధరలకు పాలు అమ్ముతున్నందువలన యీ గ్రాంటు యివ్వ వలసినదని కలెక్టరు సూచించారు. చర్చ జరిగిన అనంతరం యీ విషయం పై నిర్ణయం వాయిదా వేశారు.

కడప-కర్నూలు కాలువ బాగుచేయించాలి

జిల్లాకలెక్టరువద్దకు రాయబారం

ఖాజీపేట, మే 15 ఈనెల 9 వ తేదీన జరిగిన ఖాజీపేట ఫీర్కా రైతు మహాసభ నిర్ణయం ప్రకారం క్రియతులు డి ఎల్ వెంకటస్వామిరెడ్డి, జి రామిరెడ్డి, కె మల్లారెడ్డిగారలు డాక్టరు టి బి ఎస్ రాఘవాచార్యగారి నాయకత్వాన రాజంపేటలో మకాం చేసివున్న కడపజిల్లా కలెక్టరును, పందర్శించి ఖాజీపేట ఫీర్కా రైతు మహాసభలో చేయబడిన తీర్మానాలను వివరించుతూ ఒకవిజ్ఞప్తి పత్రం సమర్పించారు.

పర్గా గజప్రకారం కడప-కర్నూలు కాలువకు నీళ్లు వదలడంలేదనీ, వదిలిన నీళ్లలో ఎక్కువభాగం మైదుకూరు ప్రాజెక్టుదిగువభాగాన గల రైతులు మెట్టపైర్లకు వేసుకొన్నారనీ, ఆపంటలుకూడా పర్గా పండలేదనీ వివరించారు అడేకాలువకు ఎగువభాగాన ప్రొద్దుటూరు తాలూకాలోవున్న అన్నలూరు, మైదుకూరు మొదలయిన గ్రామాలకు ఇచ్చిన విధంగానే ఖాజీపేట ఫీర్కాలోని గ్రామాలన్నింటికీ తీరువాకమ్మి రెమిషన్ ఇవ్వవలెనని రాయబారవరంవారు జిల్లాకలెక్టరును అర్థించారు కడప కర్నూలు కాలువలో పూడిపోయినభాగం బాగుచేయించి 5' 7" గజప్రకారం నీళ్ళు వదిలే యేర్పాటు చేయించాలని కూడా వారు విజ్ఞప్తిచేశారు

రాయబారవర్గంవారు చెప్పిన విషయాలన్నింటిని జిల్లాకలెక్టరు పూర్వభావంగా విని, కాలువనీటి విషయంలో త్వరలో తగు దర్యాప్తు తీసికొనగలనని, తీరువాకమ్మి రెమిషన్ విషయంలో ప్రస్తుతం కడపలో జమాబందీ జరుపుతున్న అసిస్టెంటు కలెక్టరును పందర్శించమని జిల్లాకలెక్టరు రాయబారవర్గంవారికి చెప్పారు ఆ సలహా నమసరించి రాయబారవర్గంవారు కడపలో మకాం చేసిన రాజంపేట అసిస్టెంట్ కలెక్టరును పందర్శించి తీరువాకమ్మి రెమిషన్ విషయం ప్రస్తావించారు

ప్రొద్దుటూరు తాలూకాకు జమ్మలమడుగు డివిజన్ డిప్యూటీ కలెక్టరు తీరువాకమ్మి రెమిషన్ ఇచ్చినంత మాత్రాన తాముకూడా అదేవిధంగా ఇవ్వాలనడం సమంజసంకాదనీ, లెక్కలను తిరిగి పరిశీలించగలనని ఆయన రాయబారవర్గంవారికి జవాబు చెప్పారు

జిల్లాకలెక్టరుకు సమర్పించిన విజ్ఞప్తితో పాటు యీ విషయాలన్నింటిని వివరించుతూ రాయబారవర్గంవారు తంతి ద్వారా రెవిన్యూమంత్రి కొక విజ్ఞప్తి పంపించారు. (స్వ వి)

ఈరోడ్డు దగ్గర ఉన్న అరిచలూరు గ్రామంలో భూముల దినోత్సవం ప్రతిగ్రహీతలకు రాజాజీ టాలు ఇస్తున్న దృశ్యం

తిరుపెంగోడులోని గాంధీ ఆశ్రమవాసులతో రాజాజీగోష్ఠి

తిరుపెంగోడులోని చేనేతదార్ల కాలనీ ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు ఈ నెల 17 వ తేదీ నాడు ప్రారంభోత్సవం జరిపారు ఆ కాలనీ దృశ్యాన్ని కూడ చిత్రంలో చూడవచ్చు

త్రివేంద్రంలో ప్రభుత్వ నిషేధాజ్ఞల ధిక్కరణ

ప్రజాసోషలిస్టు పెద్దల అరెస్టు

త్రివేంద్రం, మే 18: తిరువాంకూరు కొచ్చిన్ రాష్ట్రం రాజధాని తిరువేంద్రంలో ఊరేగింపులు ప్రదర్శనములు జరపరాదని ప్రభుత్వం విధించిన నిషేధాన్ని నేడు ప్రజా సోషలిస్టుపార్టీ వారు ధిక్కరించిన కారణంగా పోలీసులు నేడు 10 మంది పి ఎస్ పి కార్యకర్తలను అరెస్టు చేసి, కస్టడీలోకి తీసుకున్నారు

అసలు ఈ నిషేధాన్ని నిన్న పి పి ఎస్ పి వారు ధిక్కరించి ఊరేగింపులు జరపగా అర్రుగు పి ఎస్ పి వారిని అరెస్టుచేసి పోలీసులు వారిని రెండు గంటల తర్వాత వదిలి పెట్టారు

ప్రభుత్వం ఈ ఊరేగింపుల మీద నిషేధాన్ని విధించి ఆరు నెలలు దాటుతున్నది పి ఎస్ పి వారు తాము ఈ నిషేధాన్ని ధిక్కరించి పోతున్నట్లు ముందుగా పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్‌కు తెలియజేశారు ఈ ఇన్‌స్పెక్టరు జనరలు పై ఉత్తర్వును మన్నించి, ఆ ఊరేగింపులను ప్రారంభించేందుకు వీలులేదని చెప్పాడు అయినా సోషలిస్టులు ఊరేగింపులు చేపట్టారు. అందువల్ల వారిని పోలీసులు అరెస్టు చేసారని, ప్రజలు వీరి తమ ఉద్యమాన్ని ఎంతమాత్రం బలపరచరనీ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన కూడా చేసింది

ప్రఖ్యాత కార్మిక నాయకుడు శ్రీ జి ఎస్ రామస్వామి ఉప్పు కార్మికుల కార్మికుల న్యాయ సిద్ధమైన కోర్కెలను పరిగణించాలని కోరుతూ వారం రోజులక్రిందట ఉపవాసాన్ని ప్రారంభించారు ఇవ్వాళ తీయవలసిన అవసరం ఏర్పడింది ఈ విషయాన్ని ప్రజల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి, తీసుకురావడానికి పి ఎస్ పి వారు ఈ ఊరేగింపులను ప్రారంభించారు నేడు వేలకొలది ప్రజలు పి ఎస్ పి కార్యాలయానికి వచ్చి, శ్రీ రామస్వామి స్థితిగతులను గూర్చి పరామర్శించిపోయారు తిరువేంద్రం మేయరు శ్రీ బాలకృష్ణన్ నాయర్ ఈ తిరుగాడను పరిష్కరించడానికి ప్రయత్నించేపారుగాని లాభం కల్గినట్లు కన్పించడం లేదు

పోలీసు సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ పట్టం తాను పిళ్లే ప్రభుత్వం ఉత్తర్వులను ధిక్కరించినందుకు పోలీసు మార్గమూలలనుంచి కూడా పోలీసులను లారీలమీద నగరంలోకి చేరుస్తున్నది. మే 20 వ తేదీన కార్మికులు అంతటా హర్తాళ్ జరపవలసిందిగా కూడా శ్రీ తానుపిళ్లే నేడొక ప్రకటన చేశారు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తానీ ఉద్యమాన్ని, శ్రీ రామస్వామి వి కారణాలతోనం ప్రాయోపవేశ ప్రతాన్ని పట్టారో ఆ కారణాలను బలపరుస్తున్నట్లు తంతి ద్వారా శ్రీ రామస్వామికి తెలియజేసినట్లు వార్తలు వస్తున్నాయి

మిషనరీల ప్రచారం

మధ్యప్రదేశ్‌లో విచారణ సంఘ నియామకం

పదమూరీ, మే 18 మధ్యప్రదేశ్‌కు చందలి కొన్ని జిల్లాలలో మిషనరీల కార్యకలాపాలను గూర్చి విచారణ చేయడానికి రాష్ట్రీయ ప్రభుత్వం ఒక సంఘాన్ని యేర్పరిచిందని అధికారికంగా తెలుస్తున్నది

ఈ సంఘంలో నాగపూరు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్ వి నియోగీ, పార్లమెంటు సభ్యుడయిన పటేల్ గోవిందదాస్, రాష్ట్రీయ శాసన సభ్యుడయిన శ్రీ జి ఎస్ గుప్తా గారలు సభ్యులుగా వుంటారు

భారతప్రభుత్వ సలహాను మన్నించి యేర్పరచబడిన ఈ సంఘం రెండు మాసాలలోపుగా వివేదికను అందిస్తారు

మధ్యప్రదేశ్‌కు చెందిన సర్గుజా, రాయ్‌పూర్ జిల్లాలలో క్రైస్తవ మిషనరీల అన్యమతస్థులను తిమ ఎత్తులోకి కలుపుకుంటున్నట్లు వార్తలు వచ్చినవనీ, ఈ విషయం విచారణలో వున్నదని భారతప్రభుత్వ హోంశాఖమంత్రి ఏప్రిల్ 21 వ ప్రశ్నావళిలో ప్రకటించివుండెను

ప్రభుత్వంవారు తీసుకు కలిగిస్తున్న కష్టాలనుగూర్చి మధ్యప్రదేశ్‌లోని మిషనరీలుగూడా కేంద్రప్రభుత్వానికి ఫిర్యాదులు చేశారు.

రేడియో

గురువారం మే 21 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగువార్తలు 7-15 మద్రాసు (బి) వలె 8 ఆంగ్లమున వార్తలు

మ॥ మద్రాసు (బి) వలె 1 30 (ఎ) వలె 1 40 హిందీలో వా॥ 1 50 తెలుగువార్తలు 2 మద్రాసు (బి) వలె 2 10 హిందీపాఠము 4 వాద్యస్వరం (రి)

సా॥ 5 30 పెద్దూరి కనకదుర్గాంబ (గాత్రం) 5 50 పి భువనేశ్వరరావు వీణ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6 15 సంగీత శిక్షణ 6-30 గ్రామస్థుల కార్యక్రమము ప్రకటనలు-రలు, వాతావరణము 7 తెలుగువార్తలు 7 15 గ్రామస్థుల కార్యక్రమము గీత వళి గణేశ్వరరావు బాలూరావు 7 30 సుధ (రి) 7 40 ఆకాశవాణి విజ్ఞాన పరిషత్ పుస్తకులు జి వి సుబ్బారావు (పొట్లాడువారు) పాటి బండి అప్పారావు పి లక్ష్మీకాంతం ఎ వి శిర్మ 8 పెద్దూరి కనకదుర్గాంబ (గాత్రం) 8 30 పి భువనేశ్వరరావు (వీణ) 9 ఆంగ్లమున వార్తలు 9 15 గీతావళి బాలూరావు

మద్రాసు (ఎ)

ఉ॥ 7 హ్యాగతము 7-15 తిరుళము వార్తలు 7-30 టి ఎస్ వాసుదేవన్ 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 టి యస్ కోకిలం (గాత్రం) 1 మహిళా మండలి 1 30 గీతిమంజరి (గాత్రం) 1-40 హిందీలో వార్తలు 1 50 గానమంజరి (గాత్రం) 2 తిరుళము వార్తలు 4 మద్రాసు (బి) వలె

సా॥ 5-30 పి ఎస్ గోవిందస్వామి పిళ్లై (వీణ దిస్వరం) 6 ఆంగమున వార్తలు స్థానిక ప్రకటనలు, వాతావరణము ఎ జేయ్ వార్తలు 6-15 కమలా అనంతకృష్ణన్, కొరిపెటో; విలయవిద్వాంసుడు 7-15 తిరుళము వార్తలు 7 45 మద్రాసు (బి) వలె 8 15 ద్వారం వెంకటస్వామినాయుడు (వయొలిన్) 9 ఆంగ్లమున వార్తలు 9-30 ఇరు ముద్దిక్ ఖాన్ డగ్గర్ (ఆలాప్ ధ్రుపద్-వాగ్గేయకారి) 10 పాశ్చాత్య సంగీతము

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగువార్తలు 7-15 ఉదయ గానము (రి) 7-30 మద్రాసు (ఎ) వలె

మ॥ 12 కార్మికుల కార్యక్రమము 12-30 మద్రాసు (ఎ) వలె 1 గీతమాలిక 1-30 ఆంగ్లమున వా 1-40 గీతిమంజరి (రి) 1-50 తెలుగువార్తలు 2 దిల్రుబా, విలయవిద్వాంసుడు 2-10 హిందీపాఠము 2 30 మద్రాసు (ఎ) వలె 4 కె చొక్కలింగం 4-30 మద్రాసు (ఎ) వలె

సా॥ 5 30 మద్రాసు (ఎ) వలె 6-15 టి ఆర్ మహాలింగం (వేణువు) 6 30 గ్రామస్థుల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7 తెలుగువార్తలు 7 15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఇతిహాస పరిక్షలు: ఘటనాఘట్టాలు కోడాడరామకృష్ణయ్య (ప్ర) 7-45 బజే సులాల్ అలీఖాన్ (రి) 8 15 మద్రాసు (ఎ) వలె 9-30 మరుదనక్కడి రాజగోపాలయ్యర్ (గాత్రం) 10 శ్రోతలు కోరిన పాటలు (రి)

హైదరాబాదు

ఉ 7 తెలుగువార్తలు 7 15 టి వి సుబ్రహ్మణ్యశాస్త్రి 8 ఆంగ్లమున వార్తలు 8 15 హిందీలో వార్తలు 8 30 పహాడీ సింగ్: ధిజక్ 8 40 ఆంధ్రవీణ మాత్యాస్: (వయొలిన్) 8 55 రియాజుద్దీన్ ఖాన్ ఖయాల్ ఘూర్టరీలోని

మ 12-30 కాగ కాగిణి (రి) 12 50 మరాటీలో వార్తలు శ్రీపంపార్ 1-30 వాద్య సంగీతము (రి) 1-40 భక్తిగీతాలు (రి) 1 50 తెలుగువార్తలు 5 30 బాలబినోదం 6 ఆంధ్రవీణ మాత్యాస్ (వయొలిన్) 6-10 స్థానిక ప్రకటనలు 6 15 రియాజుద్దీన్ ఖాన్: ఖయాల్ మార్వ 6-35 పహాడీ సింగ్ ధిజన్ 6-45 గ్రామసీమ: ఉపాపరిణయము (పిఠిపాటకము) 7 తెలుగువార్తలు 7-15 గ్రామసీమ, విశేషాలు, వాతావరణము 7 45 కన్నడిగులు వార్తలు 8 ఉర్దూలో వార్తలు 8 15 భారతీయ దర్శన్ కిదాం తిదర్శన్ డాక్టర్ ఆర్ శ్యాం ప్రకాశ్ (ప్ర) 8 30 రియాజుద్దీన్ ఖాన్ 8 50 పహాడీ సింగ్ 9 ఆంగ్లమున వార్తలు 9 15 టి వి. విశ్వనాథన్ (గాత్రం)

ALLWYN ALL STEEL FURNITURE



ధరలలో గొప్ప తగ్గింపు

కాబినెట్లు, సేఫులు, క్యాష్‌బాక్సులు, డెస్కులు, కుర్చీలు, డ్రెసింగు టేబిలు, తాళములు & చిలుకులు, మూతగల & మూతలేని రకాల రాకులు



ధర రు 185/-
19U2 కవ్ బోర్డు
సైజ్ 78" × 36" × 19"

ధర రు 210/-
సైలింగ్ కాబినెట్లు
యత్రా స్క్రీన్ సైజు 4 డ్రాయర్లు



సైజ్: 26" × 21" × 21 - ధర రు 400/-

అగ్నికి, దెబ్బ కాకిడికి, తడికి, దొంగలకు, పాధ్యపడని పేపులు అల్పి5 పేప్సులతో మీకు సౌఖ్యంగా వుండగలదు వ్రాయండి లేక సంప్రదించండి:

అడిసన్ & కో, లిమిటెడ్, మద్రాసు-2.

బ్రాంచిలు. బెంగుళూరు — కోయంబత్తూరు — వెల్లింగ్టన్

డీలర్లు:

సైనిక్ కన్‌స్ట్రక్షన్ కంపెని, విజయవాడ

యౌవ్వన వికాసము

యౌవ్వనపు అందమును రక్షించుకొనుట ప్రతి ఒకరికి ప్రియమైన కోరిక

"మైసూరు సాండల్ సోప్"

ఆకర్షణీయమైన దక్కులు మీకు తిరుగా ప్రసాదించుటకు నమ్మకమైన సాధనము

శరీరము నంటి పెట్టుకొనియుండు యీ సోప్‌యొక్క ఆకర్షణీ దీనిని ఎరిమళవంతము చేయుటలో గల నేర్పరితనాన్ని చాటుచున్నది

వాడిచూడి సంతృప్తి చెందండి

పెద్ద స్టోర్సు లన్నింటిలోను అమ్మబడును.

గవర్నమెంటు సోప్ ఫ్యాక్టరీ

బెంగుళూరు.

CHEAP ECONOMICAL EFFECTIVE

Restores Immediate relief

Free breathing Good sleep, Happy life

NO BAD EFFECT—IT WONT ACT ON BLOOD

RAJAH'S NO ASTHMA

POWDER CIGARETTES HUKKA PIPE BITS.

FOR BRONCHIAL ASTHMA WHOOPING COUGH & CROUP

KALPATARU PHARMACY, Rajahmundry (S. India)

మూలవ్యాధి, ఏనుగగజ్జి పూర్తిగ కుదుర్చును!

హడెన్సా రక్తస్రావమును తక్షణమే అరికట్టి యేస్థితిలోనున్న మూలవ్యాధినైనను కుదుర్చును ఆపరేషన్ అవసరము లేదు మలద్వారమందు కలుగు దురదను అమ నణంచివేయును అచటి వగుళ్లను వ్రణములనుమాన్పును

లిచెన్సా తడి, పొడి, మరి అన్ని రకముల ఏనుగగజ్జిని మొండి వ్రణములను, దర్మపు వగుళ్లను, బొల్బలను, దురదలను ఇంకను ఇతర దరువ్యాధులన్ని తీ కుదుర్చును

'మూలవ్యాధికి హడెన్సా, ఏనుగగజ్జికి లిచెన్సా

పాదుపులోపం ఇచ్చి పైజు కొనండి ఇప్పుడే జర్మనీనుండి దిగుమతి అయినదాన్ని పాదుపు కొనండి. ఏ మంగల స్టోర్సునుండి గాని తాజా స్టాకుకొనండి

స్టాకిస్టులు - మెస్సర్సు దాదా & కంపెని, నైనయప్ప నాయిక్ వీధి జి టి మద్రాసు

బెంగుళూరు పాకిస్టులు: కిర్యాకో ఫార్మసీ: 3 4 5 మార్కెటు ముందుభాగము